



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**అభివృద్ధి.. సంక్షేమం టీడీపీ సిద్ధాంతం**

43 ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర - గుణపాఠాలు: 8 6

## అమెరికా సుంకాలతో 'ఆక్వా' కుదేలు

- కేంద్రం జోక్యం చేసుకోవాలి
- సుంకాల నుంచి ఆక్వాను మినహాయించేలా ప్రయత్నించాలి
- ఏపీ జీడీపీలో ఆక్వా రంగానిది ప్రధాన పాత్ర
- సంక్షోభ సమయంలో అండగా నిలవాలి
- కేంద్రానికి సీఎం చంద్రబాబు వినతి
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ

3



# శిథిలాల నుంచి శిఖరాలకు!



రాష్ట్రంలో మళ్లీ చంద్రోదయం

అభివృద్ధిలో ఏపీ పరుగులు


ఏపీ ఈజ్ రైజింగ్: సీఎం చంద్రబాబు

- వృద్ధిరేటులో దేశంలోనే రెండో స్థానం
- 8.21 శాతం గ్రోత్‌రేటు నమోదు
- దార్శనికుడు చంద్రబాబు నేతృత్వంలో ఏడాదిలోనే 2.02 శాతం పెరుగుదల
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో వెల్లువెత్తుతున్న పెట్టుబడులు
- అభివృద్ధి వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాలకూ పెట్టుబడుల విస్తరణ
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాటలు

2

## ఆదర్శ పాలకుడు శ్రీరాముడు

**- సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్యరథం): తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను శ్రీ రామచంద్రుడు తెలియజేసారని సీఎం చంద్రబాబు అన్నారు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా ఉండాలని తన పాలన ద్వారా తెలియజేసిన సుగుణాభిరాముని చరిత్రను ఈ సందర్భంగా మననం చేసుకుందామన్నారు. వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటున్నానని, ఆ సీతారాముల కరుణతో ప్రజలందరూ ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మరోసారి అందరికీ సీఎం చంద్రబాబు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



రామతీర్థంలో రఘు రాముని కళ్యాణం 4



ఒంటిమిట్టలో వైభవంగా ధ్వజారోహణం 4

## ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడు

**- మంత్రి నారా లోకేష్**



అమరావతి (చైతన్యరథం): ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడు అని, పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. శ్రీరామనవమి సందర్భంగా ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ధర్మమార్గంలో నడిచిన వారికి శ్రీరాముడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని, ఈ శ్రీరామనవమి అందరికీ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని.. శ్రీరామ చంద్రమూర్తి దయ రాష్ట్రంపూ ఉండాలని ఆకాంక్షిస్తూ.. మంత్రి లోకేష్ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లోకేష్ మాటంటే మాటే!



ఫైల్ ఫోటో..

- నేడు మరో విడత పేదలకు పట్టాభిషేకం
- 624 మందికి శాశ్వత ఇంటిపట్టాల పంపిణీ
- తొలిదశలో మొత్తం 3 వేల మందికి పట్టాలు
- మార్కెట్ విలువ రూ.1000 కోట్లపైనే
- హామీల అమలు దిశగా అడుగులు
- మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్న లోకేష్

3

# శిథిలాల నుంచి శిఖరాలకు!

## రాష్ట్రంలో మళ్లీ చంద్రోదయం - అభివృద్ధిలో ఏపీ పరుగులు

- వృద్ధిరేటులో దేశంలోనే రెండో స్థానం
- 8.21 శాతం వృద్ధిరేటు నమోదు
- దార్శనికుడు చంద్రబాబు నేతృత్వంలో ఏడాదిలోనే 2.02 శాతం పెరుగుదల
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో వెల్లువెత్తుతున్న పెట్టుబడులు
- అభివృద్ధి వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాలకూ పెట్టుబడుల విస్తరణ
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాటలు




అమరావతి (చైతన్యరథం): దార్శనికుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసానికి పరుగులు తీస్తోంది. అరాచకం నుంచి అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి జగన్ అసమర్థ, విధ్వంసపూరిత రాజకీయమే ప్రధాన అడ్డంకి అనే విషయం మరోసారి నిరూపితమయింది. అభివృద్ధి కోసం అవసరమైన నిర్ణయాలు తీసుకుంటే.. ఏపీ పరుగులు పెడుతుందని మరోసారి రుజువయింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో రెండవ అత్యధిక వృద్ధి రేటును ఏపీ సాధించింది. మొదటి స్థానంలో తమిళనాడు ఉంది. తమిళనాడు తర్వాత మన రాష్ట్రమే ముందు ఉంది.

దేశంలో వృద్ధిరేటు పరంగా టాప్ లిస్ట్‌లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది. 2024-25 సంవత్సరానికి సంబంధించిన గ్రోత్ రేట్‌లో ఏపీ రెండో స్థానంలో ఏపీ ఉంది. కాన్‌స్టెంట్ ప్రైసెస్‌లో 8.21శాతం గ్రోత్ రేట్‌తో దేశంలో రెండో స్థానంలో నిలిచింది. 9.69 శాతం గ్రోత్ రేట్‌తో దేశంలో మొదటి స్థానంలో తమిళనాడు ఉంది.

ఏపీ గ్రోత్ రేట్‌ను నిర్ధారిస్తూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ నివేదికలో ప్రస్తావించింది. వైసీపీ హయాంలో ఏపీలో కేవలం 6.19 శాతం గ్రోత్ రేట్ మాత్రమే ఉంది. ఏడాది కాలంలో 2.02 శాతం పెరిగి 8.21 శాతంగా నమోదైంది. కరెంట్ ప్రైసెస్ విభాగంలో 12.02 శాతంగా ఏపీ గ్రోత్ రేట్ నమోదైంది. విస్తృత అధ్యయనం తరువాతే కేంద్రం ఈ గణాంకాలను విడుదల చేస్తుంది. జీఎస్డీపీ డేటాను తీసుకుని అంచనా వేస్తుంది. ఒక రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే వస్తువులు, సేవల మొత్తం విలువే జీఎస్డీపీ.

### 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం

అంధ్రప్రదేశ్‌ను ఒకవైపు విభజన గాయం మానకముందే, ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. అయినా విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో 2017-18 నాటికే అద్భుతమైన రెండంకెల 10.09 శాతం వృద్ధి రేటును సాధించి దేశం దృష్టిని ఆకర్షించాం. కానీ ఆ తర్వాత 2019లో అబద్ధాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టి, అభివృద్ధిని విస్మరించి, ఇసుకకు కృత్రిమంగా కొరత సృష్టించి, ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచారు. రాష్ట్రంలో అభివృద్ధి కుదేలయింది. జగన్ పాలనలోని ఆ విధ్వంసానికి కరోనా మహమ్మారి తోడై 2020-21 నాటికి వృద్ధి రేటు 1.52 శాతానికి పడిపోయి రాష్ట్రం అగాధంలో కూరుకుపోయింది. 2024లో అఖండ మెజారిటీతో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 15 శాతం వృద్ధి సాధించాలని దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర -2047 దార్శనిక పత్రాన్ని విడుదల చేశారు. ప్రగతిపై నిరంతరం సమీక్షలు చేసుకుంటూ, మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారు.

ఒక్కో అడుగు వేస్తూ, చిన్న విజయాలను కూడా సంబరంగా జరుపుకుంటూ, పట్టుదలతో ప్రయత్నించి ఆ అగాధం నుండి లేచి నిలబడ్డాం. వ్యవసాయ రంగం, పరిశ్రమలు నూతన శక్తితో ఊపిరి పోసుకున్నాయి.

సేవా రంగం కూడా విస్తరిస్తోంది. పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి.

### పెట్టుబడుల వెల్లువ

గత ప్రభుత్వం చాలా కీలక రంగాల్లో నిర్ణయాలు తీసుకోకుండా.. కనీసం పాత ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయకుండా ఆపేసింది. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాగానే ముందుగా అలాంటి సమస్యలను పరిష్కరించింది. అలాగే పెట్టుబడులు పెరగడం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారిశ్రామిక విధానాల్లో సంస్కరణలు, పెట్టుబడులను ఆకర్షించేలా తీసుకున్న నిర్ణయాలు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఎనిమిది నెలల్లోనే రాష్ట్రానికి దాదాపు రూ. 6.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ప్రతిపాదనలు వచ్చాయి. ఇవన్నీ ఆచరణలోకి వస్తున్నాయి కూడా. వీటివల్ల రాష్ట్ర యువతకు 4 లక్షలకు పైగా ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కో ప్రాంతానికి ఒక్కో తరహా పరిశ్రమలను రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. వారి ప్రయత్నాల ఫలితంగా పెట్టుబడులు రావటమే కాకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అవి విస్తరిస్తున్నాయి. తద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు పడుతున్నాయి.

ఈ స్పీడ్ కొనసాగితే రానున్న రోజుల్లో ఏపీ తమిళనాడును కూడా మించిపోతుంది. 2014-19 మధ్య కూడా ఏపీ అభివృద్ధిలో పరుగులు తీసింది. కానీ వైసీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమయింది.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితుల్లో కూడా మనకు పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పటికే సమీకరించుకున్న వేల కోట్ల నిధులతో రాజధాని పనులు మొదలవుతున్నాయి.


పోలవరంతో పాటు అనేక మౌలిక వసతుల నిర్మాణాలు మొదలయ్యాయి. దేశానికి గ్రోత్ ఇంజిన్ అవుతున్న ఏపీకి చంద్రబాబు నాయకత్వం ఉన్నంత కాలం అభివృద్ధిలో పరుగులు తీయటం ఖాయం.

## ఏపీ ఈజ్ రైజింగ్: సీఎం చంద్రబాబు

ఏపీ వృద్ధిరేటు దేశంలో రెండో స్థానానికి చేరడంపై ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ అంటూ సీఎం చంద్రబాబు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. 2024-25 సంవత్సరానికి గాను మన రాష్ట్రం దేశంలోనే రెండవ అత్యధిక వృద్ధి రేటును నమోదు చేసినట్లు కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు.

మన రాష్ట్రం 8.21 శాతం వృద్ధిని సాధించింది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే మన విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభం నుంచి వృద్ధి పథంలోకి తీసుకెళ్లాయి. రాష్ట్రాన్ని నూతన విశ్వాసంతో ముందుకు నడిపించాయి. వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో విస్తృత పునరుజ్జీవనం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీ పెట్టుబడులు ఈ ప్రగతికి చోదకాలుగా నిలిచాయి. గ్రోత్ రేట్ వృద్ధి పెరగడం రాష్ట్ర ప్రజల సమష్టి విజయం అంటూ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. మనం కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన బంగారు భవిష్యత్తును నిర్మించుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ మీడియాలో ఏపీ ఘనతపై వచ్చిన కథనాల క్లిప్పింగ్‌లను కూడా చంద్రబాబు తన ట్వీట్ లో పంచుకున్నారు.

# అమెరికా సుంకాలతో 'ఆక్వా' కుదేలు



- ❑ కేంద్రం జోక్యం చేసుకోవాలి
- ❑ సుంకాల నుంచి ఆక్వాను మినహాయించేలా ప్రయత్నించాలి
- ❑ ఏపీ జీడీపీలో ఆక్వా రంగానిది ప్రధాన పాత్ర
- ❑ సంక్షోభ సమయంలో అండగా నిలవాలి
- ❑ కేంద్రానికి సీఎం చంద్రబాబు వినతి
- ❑ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ



అమరావతి (చైతన్యరథం): అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి కేంద్రం అండగా నిలవాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాశారు. అమెరికా సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నించి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, ఆక్వా రైతులకు సంక్షోభ సమయంలో అండగా నిలవాలని సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

భారతదేశం నుంచి వెళ్లే సముద్రపు ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27 శాతం దిగుమతి సుంకం విధిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్రపు ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92 శాతం వాటా కలిగి ఉన్నాయి.

అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత్‌పై 27 శాతం దిగుమతి సుంకం విధించడంతో ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి దేశాల రొయ్యల ఎగుమతులపై అమెరికా కేవలం 10 శాతం పన్ను మాత్రమే విధిస్తోంది. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ.. వారికి అనుకూలంగా మారుతోంది. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (సీవీడీ) భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్‌కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటోంది.

ట్రంప్ సర్కార్ విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా దేశానికి వెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈ భారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్లకు సంబంధించిన ఉత్పత్తులు ప్యాకింగ్ పూర్తయి కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్టుల్లో ఉన్నాయి. కొత్త నిబంధనల కారణంగా ఈ ఉత్పత్తులపైనా సుంకాల భారం పడుతోంది.

యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం వరకూ దిగుమతి సుంకంతో సహా నాన్-టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ, వియత్నాం వంటి దేశాలు ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ -ఎఫ్‌టీఏ) కింద జీరో డ్యూటీ వెసులుబాటు పొందుతున్నాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను పూర్తిగా ఆక్రమిస్తున్నాయి.

మరోపక్క వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాలు భారతదేశం నుంచి సీఫుడ్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. అయితే నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక సుంకాల కారణంగా ఆ దేశాలూ మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శీతల గిడ్డంగులూ నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది. మరోవైపు ఇంకా పంట దిగుబడికి సిద్ధంగా ఉంది. 27 శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి ఎగుమతిదారులు పంట సేకరించడం నిలిపివేశారు.

ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు ఇలా అందరికీ సమస్యలు ఎదురయ్యాయి. సుంకాల నుంచి మినహాయింపు జాబితాలో రొయ్యలను చేర్చేలా అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరుతున్నా. సకాలంలో మీరు దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరిస్తే ఆక్వాపై ఆధారపడిన లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చునని సీఎం చంద్రబాబు లేఖలో అభ్యర్థించారు.

# లోకేష్ మాటంటే మాటే!

- నేడు మరో విడత పేదలకు పట్టాభిషేకం
- 624 మందికి శాశ్వత ఇంటిపట్టాల పంపిణీ
- తొలిదశలో మొత్తం 3 వేల మందికి పట్టాలు
- మార్కెట్ విలువ రూ.1000 కోట్లపైనే
- హామీల అమలు దిశగా అడుగులు
- మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్న లోకేష్



ఫైల్ ఫోటో

అమరావతి (చైతన్యరథం): మన ఇల్లు - మన లోకేష్..పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా సోమవారం 624 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పంపిణీ చేయనున్నారు. ఉదయం 9 గంటల నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో పట్టాల పంపిణీ కార్యక్రమం మొదలవుతుంది. ఉదయం కొలనుకొండ గ్రామానికి చెందిన 231 మందికి, పద్మశాలి బజార్‌కు చెందిన 127 మందికి పట్టాలు అందజేస్తారు. మధ్యాహ్నం పెనుమాక గ్రామానికి చెందిన 179 మందికి, ఉండవల్లి గ్రామానికి చెందిన 77 మందికి, ఇప్పటం గ్రామానికి చెందిన 10 మందికి మొత్తంగా 624 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది.

**లోకేష్ రాజకీయం..కేస్ స్టడీ**

రాజకీయాల్లో విజయానికి దగ్గరి దారులు ఉండవు. ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారానే విజయం సాధ్యమవుతుంది. ఆ ప్రజల అభిమానాన్ని పొందాలంటే కుల, మత, ప్రాంత భావనల నుంచి..రాజకీయ విద్వేష వాతావరణం నుంచి అందర్నీ బయటకు తెచ్చి.. రాజకీయం చేసేది మీ మంచి కోసమే అని మొదట వారికి నమ్మకం కలిగించాలి. మంత్రి నారా లోకేష్‌ను కేస్ స్టడీగా తీసుకుంటే.. రాజకీయం ఎంత సక్సెస్ ఫుల్‌గా చేయొచ్చో అర్థమవుతుంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత నిధులతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన లోకేష్.. పార్టీ అధికారంలోకి వచ్చి మంత్రి పదవి చేపట్టిన తరువాత మంగళగిరి ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పరంగా చేయాల్సిన పనుల విషయంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని కనిపెట్టుకుని ఉండి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నారు. వీలైనన్ని సమస్యలు పరిష్కరించారు. అధికారంతోనే పరిష్కరించగలిగే సమస్యలకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని నెరవేరుస్తున్నారు. మంత్రిగా ఉన్నా.. పార్టీ బాధ్యతలు చేపడుతున్నా.. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీల జాబితాను పక్కన పెట్టుకుని ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా పనులు చేపడుతున్నారు.

మంగళగిరిలో ప్రజలు వాకింగ్‌కు వెళ్లేందుకు అటవీ పార్క్‌ను ఉపయోగించుకుంటారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆ పార్క్‌లోకి వాకింగ్‌కు వెళ్లడానికి డబ్బులు కట్టాల్సి వస్తుందని ఫిర్యాదు చేశారు. దాంతో డబ్బులు కట్టకుండా వాకింగ్‌కు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. అది చాలా చిన్న హామీ..కానీ గుర్తుంచుకుని ఆ హామీని ఇటీవల నెరవేర్చారు. ప్రభుత్వ పరంగా సాధ్యం కాకపోతే సొంత నిధులను ఇచ్చారు. ఇంత చిన్న హామీని లోకేష్ పక్కాగా గుర్తు పెట్టుకున్నారంటే.. ఇక పెద్ద హామీల పట్ల ఎలాంటి నిబద్ధత చూపిస్తారో చెప్పాల్సిన పని లేదు.

**రెండున్నర దశాబ్దాల కల సాకారం**

అందులో భాగంగానే మంగళగిరి నియోజకవర్గంలోని పేద ప్రజల రెండున్నర దశాబ్దాల కలను సాకారం చేస్తూ శాశ్వత ఇంటి పట్టాలను అందజేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో నారా లోకేష్ ప్రచారం చేస్తూ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91 వేలకు పైగా భారీ మెజారిటీతో లోకేష్‌ను మంగళగిరి ప్రజలు గెలిపించారు. గెలిచిన తరువాత ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు లోకేష్ కార్యాచరణ మొదలుపెట్టారు. లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో, కొండవాలుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా కష్టపడి, తినీతినకా కష్టపడి తాము నిర్మించుకున్న ఇంటిని స్థలంతో సహా క్రమబద్ధీకరించాలని దశాబ్దాలుగా ఎంతోమంది నాయకులను వేడుకుంటూనే ఉన్నారు. దీనిపై హామీలు ఇచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందిన నాయకులెవరూ గెలిచిన తరువాత పట్టించుకున్న పాపాన పోలేదు.

అయితే ఇచ్చిన మాట తప్పని నాయకుడు లోకేష్ భారీ మెజారిటీతో తనను గెలిపించిన మంగళగిరి ప్రజల పట్ల తన నిబద్ధతను రుజువు చేసుకుంటూ పేదల ఇళ్లను క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేసి విజయవంతమయ్యారు. మంత్రివర్గ సమావేశంలో ఆమోద ముద్ర వేయించుకుని మొదటి దశలో 3 వేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. వీటి విలువ మార్కెట్ రేటు ప్రకారం రూ.1000 కోట్లకు పైనే. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకుని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు.

ఈ నెల 3 న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి అందజేశారు. ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ గురువారం ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. 4వ తేదీన యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు 546 మందికి మంత్రి లోకేష్ పట్టాలు అందజేశారు. కొందరు మహిళలు మంత్రి నారా లోకేష్ ఇళ్ళ పట్టాలు అందిస్తుంటే తీవ్ర భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. మరికొందరు నారా లోకేష్‌ని మనసారా దీవించారు. రెండున్నర దశాబ్దాలుగా ఈ భూపట్టాల కోసం పడిన పాట్లు గుర్తు చేసుకొంటూ చాలా మంది తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

## రామతీర్థంలో కన్నుల పండువగా

# సీతారాముల కల్యాణ మహోత్సవం







- పట్టువస్త్రాలను సమర్పించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- కుమార్తెతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించిన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు
- స్వామివారిని దర్శించుకొని పూజలు చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

రామతీర్థం (చైతన్యరథం): శ్రీరామనవమి పురస్కరించుకుని విజయనగరం జిల్లా రామతీర్థంలో సీతారాముల కల్యాణోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ మహోత్సవం కనులపండుగగా సాగింది. దేవస్థానం కల్యాణోత్సవ మండపంపై సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం పది గంటలకు ఈ వేడుక ప్రారంభం కాగా... ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణోత్సవ మండపానికి తీసుకొచ్చారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు జేజేలు పలుకుతుండగా సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగల్య ధారణ చేశారు. ముత్యాల తలంబ్రాలు పోశారు. ఈ అపూర్వ దృశ్యాలను చూసి భక్తులు పరవశించారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సతీసమేతంగా అధికార లాంఛనాలతో శ్రీ సీతారాములకు పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. సంప్రదాయానుసారం ఆలయ అనువంశిక ధర్మకర్త, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుమార్తె, విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

ఆనవాయితీ ప్రకారం సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహస్వామి క్షేత్రం నుంచి పట్టు వస్త్రాలను, మంత్రి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దంపతుల చేతుల మీదుగా, సింహాచలం ఈవో సుబ్బారావు అందజేశారు. మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి దంపతులు కళ్యాణ మండపంలో కూర్చొని పరిణయ వేడుకను కనులారా తిలకించారు. అంతకుముందు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఒంటిమిట్టలో ఘనంగా ధ్వజారోహణం

## - సీతారామ కళ్యాణానికి తలంబ్రాల తయారీ ప్రారంభం



ఒంటిమిట్ట (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, నేత్రోల్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈనెల 15 వరకు ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 11న సీతారాముల వారి కల్యాణోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామివార్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణంలేని జరగని ఏకైక ఆలయం ఒంటిమిట్ట కోదండ రామ స్వామి ఆలయమే.

### తలంబ్రాల తయారీ ప్రారంభం

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఒంటిమిట్ట ఆలయంలో ఆదివారం తలంబ్రాల తయారీ శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో టీటీడీ ప్రారంభించింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పీఏసీ వద్దకు తీసుకొచ్చారు. శ్రీ సీతారామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు ఏప్రిల్ 3న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేసి, తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు శ్రీవారి సేవకులు వచ్చారు. దాదాపు 425 మంది శ్రీవారి సేవకులు లక్షకు పైగా తలంబ్రాల ప్యాకెట్ల తయారీలో పాల్గొంటున్నారు.





చైతన్యరథం

# అయోధ్యలో అద్భుత దృశ్యం

## - బాలరాముడి నుదిటిపై సూర్య తిలకం

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రాముడి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి ఇది. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై 'సూర్య తిలకం' చూసి భక్తులు పరవశించారు.

అయోధ్య ఆలయంలో గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకం వలే కన్పిస్తుంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆరఐ) శాస్త్రవేత్తలు దీనిని నిర్మించారు.

ప్రతి శ్రీరామ నవమి రోజున బాలరాముడి నుదుటిపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అందుకోసం గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ శ్రీరామ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చితత్వంతో గణించారు.





## రేపు, ఎల్లుండి డెహ్రాడూన్‌లో మంత్రి డోలా పర్యటన

### - చింతన్ శివిర్ సమావేశంలో పాల్గొననున్న మంత్రి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఈ నెల 7,8 తేదీల్లో డెహ్రాడూన్ లో పర్య టించనున్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం జరగనుంది. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు హాజరవుతారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై మంత్రులకు అవగాహన కల్పించనున్నారు.

## అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుండాలి

### - తిరుమల శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపిన హెూంమంత్రి అనిత

తిరుమల (చైతన్యరథం): అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ ముందుండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. తిరుమల శ్రీవారిని కుటుంబసమేతంగా ఆమె ఆదివారం దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో మంత్రి అనిత స్వామివారి సేవలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని హెూంమంత్రి దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవాలని, రాష్ట్ర ప్రజలు బాగుండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు అనిత తెలిపారు. శ్రీరామనవమి నాడు శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యమని హెూంమంత్రి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు శనివారం రాత్రి తిరుమలలోని భూవరాహ స్వామి ఆలయాన్ని హెూంమంత్రి అనిత దర్శించుకున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా



తిరుమల (చైతన్యరథం): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సీజేఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు మేళతాళాలు, వేద మంత్రాల నడుమ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సంప్రదాయబద్ధంగా ఇష్ఠికఫాల్ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తరువాత భారత ప్రధాన న్యాయమూర్తికి అర్చకులు శేష వస్త్రం కప్పిన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అటు తరువాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని టీటీడీ ఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్‌ఛార్జ్ సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


### సాదర వీడ్కోలు

భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఏర్పేడు మండలంలో ప్రసిద్ధి గాంచిన మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ క్లస్టర్, శ్రీకాళహస్తి కలంకారీ క్లస్టర్ ప్రాశస్త్యాన్ని వివరించి శ్రీ వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను, శ్రీకాళహస్తి కలంకారీ కాన్వాస్ ను అందచేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగుపయనమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకి సాదర వీడ్కోలు లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ శ్రీనివాస శివరాం, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జ్యుడీషియల్ ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనుంజయ నాయుడు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్‌లో తయారు చేసిన శ్రీవెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను, అలాగే శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్‌లో తయారు చేసిన కలంకారి క్యాన్వాస్‌ను అందించారు.



చైతన్యరథం



# అభివృద్ధి.. సంక్షేమం టీడీపీ సిద్ధాంతం

## 43 ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర -గుణపాఠాలు 8



-గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

అమరావతి ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధికంగా ఉన్నారు. కమ్మవారు ఎందరున్నారో అదేస్థాయిలో రెడ్లు కూడా అమరావతి ప్రాంతంలో ఉన్నారు. విజయవాడ-1, గుంటూరు-1లో ముస్లిం మైనార్టీలు అధికం. విజయవాడ సెంట్రల్, గుంటూరు-2లో కాపు, బ్రాహ్మణ, వైశ్య సామాజిక వర్గాలు గణనీయంగా ఉన్నాయి.

- మంగళగిరి బీసీ సామాజిక వర్గకేంద్రం. అమరావతి చుట్టుపక్కల 6 ఎస్సీ నియోజవర్గాలున్నాయి. అమరావతి కులాల కాస్మోలిటన్ నగరం.
- అమరావతి రాష్ట్రం.. అన్ని ప్రాంతాలకు సమదూరంలో నడిబొడ్డునుంది. ఇతర రాష్ట్ర రాజధానులు నీటి కొరత, ట్రాఫిక్ సమస్యలతో సతమతమౌతున్నవి. అమరావతి నీటి కొరత లేని ప్రపంచస్థాయి రాజధాని అవుతుంది. తెలుగువారు గర్వించే మరో మహానగరాన్ని చంద్రన్న నిర్మిస్తున్నారు. కేంద్రం కూడ సహాయ పడుతుంది.
- ఏపీ భవిష్యత్‌ను కోరే వారందరూ రాజకీయాలకు, కుల, మత, ప్రాంతీయ సంకుచిత భావాలకు అతీతంగా జగన్ ముఠా దుష్ప్రచారాల్ని ఖండించాలి.

### పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల కల్పన:

- 2014-19 మధ్య చంద్రన్న ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించింది. 5.13 లక్షలమందికి ఉద్యోగాలు కల్పించారు. ఈ వాస్తవాలను మాజీ పరిశ్రమల శాఖామంత్రి మేకపాటి గౌతంరెడ్డి శాసనమండలికి రాతపూర్వకంగా ఇచ్చారు.
- లోకేష్ ఐటీ మంత్రి కాకముందు రాష్ట్రంలో 5వేల మంది మాత్రమే ఐటీ ఉద్యోగులుండేవారు. 2019 నాటికి ఆ సంఖ్యను 35 వేలకు పెంచారు. 15 ఐటీ పార్కులు, 72 స్టార్టప్ కంపెనీలు తెచ్చారు.
- ఒక్క కియా కార్ల పరిశ్రమవల్ల 18 వేల ఉద్యోగాలు, ఉపాధి వచ్చింది. కియావల్ల ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండ ప్రాంతంలో 5 లక్షలున్న ఎకరం 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ధర పలికింది.
- 2019లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగివుంటే మరో రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చి ఉండేవి. జగన్ కమిషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేయించి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేశాడు.

### కేంద్ర విద్యా సంస్థల స్థాపన :

- ఐఐటి-తిరుపతి; ఐఐఎస్ఈఆర్ తిరుపతి; ఐఐఐటీ-శ్రీసిటీ; సెంట్రల్ యూనివర్శిటీ అనంతపురం; నేషనల్ అకాడమి ఆఫ్ కస్టమ్స్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్-హిందూపూర్; ఐఐఐటీ -కర్నూలులో స్థాపించడమైంది.
- ఇండియన్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్స్ మేనేజ్‌మెంట్, నెల్లూరు; ఏఐఐఎంఎస్-మంగళగిరి; నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్ నంబూరు; స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ; ఎన్ఐటి తాడేపల్లెగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా; ఇండియన్ మారిటైం యూనివర్సిటీ-విశాఖ; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ-విశాఖ; ఐఐఎం-విశాఖ; నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి-విశాఖ స్థాపించడమైంది.
- ఎస్ఆర్ఎం, విఐటి, అమృత యూనిర్సిటీలు కూడా రాష్ట్రానికి వచ్చాయి.

### గ్రామీణాభివృద్ధి - ఆనాడు పంచాయితీ రాజ్

### మంత్రిగా ఉన్న నారా లోకేష్

- ఉపాధి హామీ నిధులతో 32 వేల కిలోమీటర్ల సిమెంట్లు రోడ్ల నిర్మాణం.
- కేంద్ర ఆర్థిక సంఘం నిధులు డైవర్ట్ చేయకుండా పంచాయతీలకు ఇచ్చారు. అదనంగా రాష్ట్ర నిధులిచ్చారు.
- స్థానిక ఆదాయవనరుల్లో పంచాయతీలకు వాటా.
- సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు గౌరవ వేతనం పెంచారు.
- స్వేచ్ఛగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు.

### 12 లక్షల నాణ్యమైన ఇళ్లు నిర్మించిన చంద్రన్న:

| | | |
|---|---|---|
| ఎ. | గ్రామాల్లో నిర్మించివి: | 7,76,456 |
| బి. | పట్టణాల్లో టిడ్కో: | 2,62,216 |
| సి. | గతంలో ఆగిపోగా తిరిగి నిర్మించినవి: | 2,17,375 |
| **మొత్తం:** | | **12,56,047** |

- టీడీపీ ప్రభుత్వం పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి పట్టాలిచ్చింది.
- సెంటు పట్టా పేరుతో జగన్ ముఠా రూ.7 వేల కోట్లు దోచుకుతిన్నది.

### మహిళా సాధికారత

- డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ప్రతి మహిళకు సమానంగా రూ.20 వేలు ఇచ్చారు.
- పెళ్లికానుకలు, పండుగ కానుకలు ఇచ్చారు.
- బాలికలకు లక్షలాది సైకిళ్లు ఇచ్చారు.
- 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు చ్చారు.
- అత్యాచారాలు, హత్యలు అదుపు చేశారు.

### సొంత కాళ్లపై నిలబడే సంక్షేమం

- పింఛన్లు ప్రారంభించింది ఎన్టీఆర్. పెద్దమొత్తం పెంచింది చంద్రన్న
- ఎన్టీఆర్ రూ.30లతో పింఛను ప్రారంభించారు. చంద్రన్న దాన్ని రూ.75, తరువాత 2 వేలకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచారు.
- నేడు ఇస్తున్న రూ.4 వేలలో ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చింది రూ.2,875కాగా జగన్ ఆయన తండ్రి కలిపి ఇచ్చింది కేవలం రూ.1,125 మాత్రమే.
- జగన్ మొదటి ఏడాది పింఛను రూ.250 పెంచగా, చంద్రన్న మొదటి నెలలోనే రూ.1000లు పెంచారు.

### అన్న క్యాంటీన్లు - పేదల పెన్నిధి చంద్రన్న:

- 2014-19 మధ్య 204 అన్న క్యాంటీన్ల ద్వారా 7.25 కోట్ల మందికి అన్నం పెట్టారు.
- అన్న క్యాంటీన్లు రద్దు చేసి జగన్ పేదల కడుపు కొట్టారు.
- నేడు తిరిగి అన్న క్యాంటీన్లు ప్రారంభించింది చంద్రన్న ప్రభుత్వం.

### చంద్రన్న బీమా:

- 2014-19 మధ్య 2.20 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు బీమా సౌకర్యం.
- ప్రమాద బీమా రూ.5 లక్షలు. సహజ మరణానికి రూ.2 లక్షలు ఇచ్చారు.
- జగన్ చంద్రన్న బీమా రద్దు చేశారు.
- 2024 నుండి ఈ పథకాన్ని తిరిగి పెట్టడమే కాక బీమా 10 లక్షలకు పెంచారు.

### నిరుద్యోగ భృతి:

- 6 లక్షల మందికి నెలకు రూ.2000 నిరుద్యోగ భృతి ఇచ్చారు.
- ఇలా చంద్రన్న 120 సంక్షేమ పథకాలు అమలు చేశారు.
- ఇన్నోవా కార్లు ఇచ్చి డ్రైవర్లను ఓనర్లుగా చేసి స్వంత కాళ్ళపై నిలిపారు.
- విదేశీ విద్య, భూమి కొనుగోలు పథకం, ఆదరణ ఆధునిక పరికరాలు ఇలాంటివి ఇచ్చి పేదల్ని సొంత కాళ్ళపై నిలబెట్టే పథకాలు పెట్టారు చంద్రన్న. ఈ పథకాల్ని రద్దు చేసి పేదల్ని బిచ్చగాళ్లుగా చేశారు జగన్.

### సామాజిక న్యాయం:

### బీసీ బంధువు -మన చంద్రన్న

- 2014-19 మధ్య బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూ.36 వేల కోట్లు ఖర్చు చేశారు.
- 4.20 లక్షల మందికి ఆదరణ పరికరాలు అందజేశారు.
- బీసీ కార్పొరేషన్ల ద్వారా రూ.3,700 కోట్లు ఖర్చు పెట్టారు.
- 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేశారు.
- 16 యూనివర్సిటీల్లో 9మంది బీసీల్ని విసీలుగా నియమించారు. ఇలా ఎన్నో చేశారు.
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు చంద్రన్న. దీన్ని 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగ పదవులకు దూరం చేశారు జగన్.

### దళిత బాంధవుడు - మన చంద్రన్న

- సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా ఎస్సీలు స్వంత కాళ్ళపై నిలబడే పథకాలు పెట్టారు.
- ఇన్నోవా కార్లు ఇచ్చి దళిత డ్రైవర్లను ఓనర్‌లుగా చేశారు.
- విదేశీ విద్యా పథకం పెట్టారు.
- బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు పెట్టారు.
- దళిత వాడల్లో సిమెంట్ రోడ్ల నిర్మించారు.
- గృహ నిర్మాణంలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టారు.

### గిరిజన సూర్యుడు - మన చంద్రన్న

- టీచర్ పోస్టులు 100 శాతం గిరిజనులతో భర్తీ చేసేలా జీఓ నెం.3 విడుదల చేశారు.
- విదేశీ విద్యకు రూ.10 లక్షల నుండి రూ.15 లక్షలకు పెంచారు.
- గిరిపుత్రికా కళ్యాణం ద్వారా పెళ్ళి పీటలపైనే 50 వేల నుండి లక్ష వరకు ఆర్థిక సాయం అందించారు.
- ఫీడర్ అంబులెన్సుల ఏర్పాటు.
- 2 లక్షల ఎకరాల్లో కాఫీ సాగుకు రూ.526 కోట్లు ఖర్చు చేశారు.

### మైనారిటీ మిత్ర - మన చంద్రన్న

- కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు.
- 11 అంతస్తుల హాజ్ హౌస్ నిర్మాణం.
- దుల్హాన్ ద్వారా 50 వేల ఆర్థిక సహాయం.
- ఇమాం, మౌజన్‌లకు ప్రతి నెలా గౌరవ వేతనం
- రంజాన్ తోఫా అందించారు.
- వక్ఫ్ భూములు కాపాడారు.
- ఇలా అభివృద్ధి సంక్షేమం.. సామాజిక న్యాయం చేయడంలో చంద్రన్న ప్రభుత్వం దేశంలోనే ప్రత్యేకత సంతరించుకొన్నది.

### ఉద్యోగ, కార్మిక సంక్షేమం

- 2015-16లో రాష్ట్ర బడ్జెట్ రూ.1,11,824 కోట్లు. అయినా ఉద్యోగులకు, పెన్షనర్లకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. ఒక కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికులకు చంద్రన్న భీమా ఇచ్చారు.
- ఉచిత ఇసుకతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చేతి నిండా పని కల్పించారు.
- ఆర్టీసీ, విద్యుత్, మున్సిపల్, మెడికల్ హెల్త్, పంచాయితీ సిబ్బందికి వేతనాలు ఇచ్చారు.
- కోటి మంది డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా ఒక్కొక్కరికి రూ.20 వేలు ఇచ్చారు.

### కార్యకర్తల సంక్షేమం

- దేశంలోనే తొలిసారిగా కార్యకర్తల సంక్షేమం విభాగం ఏర్పాటు చేసిన ఘనత లోకేష్‌దే.
- కార్యకర్తల సంక్షేమం కోసం ప్రమాద బీమా ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున రూ.130 కోట్లు అందిచడమైంది.
- ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యా సంస్థల ద్వారా 1447 మంది కార్యకర్తల పిల్లలకు ఆర్థిక సహాయం చేయడమైనది. పలు విద్యా సంస్థల్లో మరో 2541 మంది పిల్లల విద్యకు సహాయం చేశారు.
- సిఎంఆర్ఎఫ్, బసవ తారకం ఆసుపత్రి ద్వారా పెద్ద ఎత్తున సహాయం చేయడమైనది.
- ఇలా పార్టీ సభ్యుల్ని, కార్యకర్తల్ని కుటుంబ సభ్యులుగా చూసుకొంటున్నది టీడీపీ మాత్రమే.

> **లోకేష్ ఐటీ మంత్రి కాకముందు రాష్ట్రంలో 5వేల మంది మాత్రమే ఐటీ ఉద్యోగులుండేవారు. 2019 నాటికి ఆ సంఖ్యను 35 వేలకు పెంచారు. 15 ఐటీ పార్కులు, 72 స్టార్టప్ కంపెనీలు తెచ్చారు. ఒక్క కియా కార్ల పరిశ్రమవల్ల 18 వేల ఉద్యోగాలు, ఉపాధి వచ్చింది. కియావల్ల ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండ ప్రాంతంలో 5 లక్షలున్న ఎకరం 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ధర పలికింది.**



# అనువైన చోటకు మార్కెట్‌ను తరలించండి

### కలెక్టర్, మునిసిపల్ అధికారులకు కేంద్రమంత్రి రామ్మోహన్, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం







శ్రీకాకుళం, (చైతన్యరథం): నగరాన్ని త్వరిత గతిన అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధ చేయాలని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అభివృద్ధికి ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్దంగా ఉందన్నారు. అయితే ముందుగానే అంచనాలు, బడ్జెట్ రూపొందించాలన్నారు. కార్యాచరణ రూపొందించే ముందు స్థానిక వ్యాపారులు వర్తకులు, పుర ప్రముఖులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా , ముఖ్యంగా జిల్లా ప్రధాన కేంద్రం శ్రీకాకుళం నగరం అభివృద్ధి లేక చాలా అధ్వానంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం , రాష్ట్రాన్ని అన్ని జిల్లాలను ముఖ్యంగా జిల్లా ప్రధాన కేంద్రాలను అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. శ్రీకాకుళం నగరంలో అధ్వాన్నంగా ఉన్న పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పడగొట్టి పూర్తి స్థాయిలో అన్ని వర్గాల వారికి సంతోషం, ఆనందించే విధంగా అభివృద్ధి చేద్దామని అందుకు కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, అధికారులు త్వరగా అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముందుగా మార్కెట్‌లో పూర్తి హంగులతో షాప్స్ పునర్నిర్మాణానికి ప్రణాళికలు ఏప్రిల్ 15 కల్లా తగిన విధంగా సిద్ధం చేయాలన్నారు. నిధుల విషయంలో ముఖ్యమంత్రి, ప్రభుత్వంతో పూర్తి సహకారం ఉంటుందని కేంద్ర , రాష్ట్ర మంత్రులుగా అందుకు పూర్తిగా శ్రీకాకుళం జిల్లా , నగరం అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, నిరంతరం కృషి చేస్తామని కేంద్ర , రాష్ట్ర మంత్రి వర్యులు అభివృద్ధి ప్రదాతలు, చెప్పింది చేసి చూపించే కింజరాపు రామ్మోహన్ నాయుడు , కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు గౌరవ కేంద్ర, రాష్ట్ర మంత్రి వర్యులు, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ గారు, అధికారులు , పార్టీ నాయకులు మొత్తం మార్కెట్ ప్రాంతాలు లో పర్యటించి అద్వానంగా ఉన్న మార్కెట ప్రాంతాలు పరిశీలించారు. అనంతరం మార్కెట్‌లోని శ్రీ రామ మందిరానికి వెళ్ళి స్వామికి పూజలు నిర్వహించారు.








## ఘనంగా జగదభిరాముని కళ్యాణం

కోవూరు, (చైతన్యరథం): కోవూరు మండలం పడుగుపాడు గ్రామములోని ధాత్రి గ్రీన్ హెూమ్స్‌లో వెలసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ రామ నవమి సందర్భంగా జరిగిన సీతారాముల కల్యాణంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పాల్గొని, సీతారాములు వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు డి శ్రీవివాసులు, వినుకోట రాఖీ, ఇంటురి విజయ్, పయేజ్ తదితరులు ఉన్నారు.



## శ్రీరాముడి దయ, సీఎం చంద్రబాబు సమర్థతతో అగ్రగామిగా ఏపీ

### శ్రీరామ నవమి పూజల్లో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు

గజపతినగరం, (చైతన్యరథం): విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గజపతినగరం మండలం లింగాలవలస గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి మహెూత్సవ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్న గ్రామం అయినా చాలా పెద్దమనసుతో గ్రామ ప్రజలు తరపున దవల వెంకటరమణ ఆహ్వానించారని, కలిశెట్టి అప్పలనాయుడు వెంకటరమణకి, ఆ గ్రామ ప్రజలకి ధన్యవాదములు చెబుతూ ఆ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, ఈ గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలతో శ్రీరామ చంద్రుడు అనుగ్రహించి ప్రజలు శుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. కూటమి హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో కేంద్రం సహకారం అందుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుని, విశాఖ ఉక్కును కాపాడుకుని అన్ని విధాలుగా ఏపీ దేశంలో అగ్రస్థానంలో నిలవాలన్నారు. ఇందుకు అన్నివర్గాల నుండి సహకారం లభించేలా శ్రీరాముడు సహకరించాలని ప్రార్థించారు.



## వైభవంగా జానకీరాముల కళ్యాణం

### పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి, కూటమి నాయకులు



అనపర్తి, (చైతన్యరథం): శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం అనపర్తి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి కళ్యాణం మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘ దంపతులు, ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతులు స్వామిని దర్శించుకున్నారు. అనపర్తి మండలం రామవరంలో శ్రీమతి నల్లమిల్లి సత్యవతి మూలారెడ్డి నగర్ కాలనీ లో "శ్రీరామ నవమి" సందర్భంగా స్వామి వారికి కళ్యాణం మహెూత్సవం నిర్వహించి, స్వామి వార్లను దర్శించుకున్నారు. యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘ రెడ్డి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి నల్లమిల్లి సత్యవతి,ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతులు,కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం లో అనపర్తి నియోజకవర్గ, మండల నాయకులు, రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా కోదండ రాముని కళ్యాణం





రాయచోటి, (చైతన్యరథం): శ్రీ రామనవమి పురస్కరించుకొని రాయచోటి పట్టణం, ఎన్జీవో కాలనీలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మంత్రివర్యుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రివర్యులను అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి చెంతకు తీసుకెళ్లారు. పూజా కార్యక్రమాలు అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తండ్రిమాట జవదాటని ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడని కొనియాడారు. శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని మా ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఒక మనిషిని మంచి అలవాట్లతో సన్మార్గంలో నడవాల్సిన ఆదర్శాన్ని ఆచరణాత్మకంగా చూపిన సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీతారాముల కళ్యాణానికి జిల్లా నలుమూలల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు రాష్ట్ర ప్రజలకు, రాయచోటి నియోజకవర్గం ప్రజలకు, ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## 16న ఒంటిమిట్ట రాముడి కళ్యాణం

### మంత్రి మండిపల్లికి ఆలయ కమిటీ ఆహ్వానం

చిన్నమండెం, చైతన్యరథం): ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి కళ్యాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తప్పక హాజరు కావాలని శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటీ అర్చక స్వాములు ఆదివారం మంత్రి నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల ఏప్రిల్ 11,వ తేదీ శుక్రవారం రాత్రి స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని కళ్యాణానికి మంత్రివర్యులు తప్పక హాజరు కావాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన మంత్రివర్యులు స్వామివారి కళ్యాణానికి హాజరవుతానని వారికి తెలిపారు.

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

### సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి మండిపల్లి

రాయచోటి, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యల హాజరై తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని ప్రజలు సమర్పించే అర్జీలలో ఎక్కువ శాతం భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నాయన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి సమస్యల పరిష్కరించాలన్నారు. రానున్న రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.





## మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ అన్నదానం

రాయచోటి, (చైతన్యరథం): శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం, ఎన్జీవో కాలనీలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి జిల్లా నలుమూలల 6 వేల పై చిలుకు మంది భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అలంకరణలతో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కోదండరాముని సన్నిధిలో మంత్రి మండిపల్లి

రాయచోటి, (చైతన్యరథం): శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని జగదాంబ సెంటర్‌లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి సాధించి రామరాజ్యం అనుభూతిని కలిగిస్తామన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గత పాలకుల విధ్వంసాన్ని అధిగమించడానికి ఎదురైన ఇబ్బందుల వల్లే సక్షకమ ఫలాల పంపిణీకి జాప్యం జరుగుతోందన్నారు. సీఎం చంద్రబాబు దార్శనిక పాలనలో అన్ని విధాలుగా ప్రజలకు ఆనందం కనిపిస్తుందన్నారు.



# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, చైతన్యరథం): జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారి పల్లెలోని తమ నివాసంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి తమ సమస్యల పరిష్కారానికి అధికారుల దగ్గరికి రావడం జరుగుతుందని అధికారులు బాధితుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అప్పటికప్పుడే వారి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా జిల్లాలో ప్రజలు పలు సమస్యలపై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాదర్బార్ కార్యక్రమంలో ద్వారా ప్రజల సమస్యలు చాలావరకు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రానున్న రోజులలో అన్నమయ్య జిల్లాను సమస్యల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి వాటిని పరిష్కరించడం జరిగింది.





# త్వరలో టర్ఫ్ కోర్టు నిర్మాణం చేపడతాం

### ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరంలో అట్టహాసంగా రాష్ట్ర హాకీ పోటీలు ప్రారంభం

ధర్మవరం, (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఈ నెల 6 తేదీ నుంచి 9వ తేదీ వరకు 15 వ ఏపీ స్టేట్ ఛాంపియన్షిప్ హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. తొలుత క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన క్రీడాకారులకు ఇరువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని తెలిపారు. మన ధర్మారంలో రాష్ట్రంలోని హాకీ క్రీడా కారులను ఒక చోటికి చేర్చి పోటీ నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయమని నిర్వాహకులను అభినందించారు. ఊక అశ్వత్త నారాయణ మెమోరియల్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు, చిలక మధుసూదన్ రెడ్డి, తదుపరి ఏపీ స్టేట్ ఉపాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, స్టేట్ అధ్యక్షులు చానుక రాజు, స్టేట్ కార్యదర్శి హర్షవర్ధన్, స్టేట్ కోశాధికారి థామస్, సౌత్ రైల్వే ఆఫీసర్ కత్తి గీతారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం ఒకటవ రోజు జరిగిన హాకీ పోటీలు వివరాలను నిర్వాహకులు తెలుపుతూ చిత్తూర్-కాకినాడ తరపడగా 10 గోల్తో కాకినాడ విజయం, ప్రకాశం-నంద్యాల తలపడగా ఐదు గోల్తో ప్రకాశం విజేత, విశాఖపట్నం-శ్రీకాకుళం తో తలపడగా శ్రీకాకుళం 3.2 గోల్తో విజేత, అన్నమయ్య-మాన్యం తలపడగా అన్నమయ్య 5 గోల్తో విజేత, తిరుపతి-నెల్లూరు తలపడగా తిరుపతి ఐదు కోల్ తో విజేత, అనకాపల్లి-వెస్ట్ గోదావరి తలపడగా రెండు గోల్తో అనకాపల్లి విజేత, కడప-కర్నూలు తలపడగా 12 గోలుతో కడప విజేత గా నిలిచారు. ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 22 టీములకు 440 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొదటిరోజు హాకీ పోటీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాల అందించిన అందరికీ కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, శ్యామ్ రావు, కృష్ణాపురం జమీర్, పోతుకుంట రాజు, బిల్లే శ్రీనివాసులు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, కంచుపు నరప్ప, రవికుమార్, అనిల్, నాగేంద్ర, రమేష్, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




















# ధర్మవరంలో వైభవంగా సీతారామ కళ్యాణం

### పాల్గొన్న ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, (చైతన్యరథం): రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు నేడు ధర్మవరం పట్టణంలో నిర్వహించిన పలు ఆలయాలలోని శ్రీరామ కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. ఆయన రామ్‌నగర్‌లోని శ్రీ కోదండరామస్వామి ఆలయం, గీతానగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, దిమ్మిలి సెంటర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి, మంత్రోచ్చారాలతో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకుల వేదాశీర్వచనాలు స్వీకరించిన మంత్రి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సుఖసంతోషాలతో జీవించాలనే అభీష్టంతో శ్రీరాముని పాదాలవద్ద ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, శాంతి, భద్రత, అభివృద్ధి సాధ్యపడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రామాయణంలోని 24 వేల శ్లోకాలు ఆదర్శవంతమైన జీవన విధానం, ధర్మ పాలన గురించి బోధిస్తాయని చెప్పారు. మంచి బాలుడు, కుమారుడు, విద్యావంతుడు, గుణవంతుడు, రాజనేత అంటే గుర్తొచ్చేది శ్రీరాముడే, అన్నారు. వాల్మీకి నుంచి విశ్వనాథ సత్యనారాయణ వరకు, ఆంజనేయస్వామి నుంచి భద్రాచల రామదాసు వరకు ఎంతో మంది శ్రీరాముని మహిమను కీర్తించారన్నారు. అలాంటి శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యలో అద్భుతమైన రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి దక్కింది అని చెప్పారు. ప్రధానమంత్రి శ్రీరాముని బాటలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దేశాన్ని పాలిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు. మనం కూడా రాముని ఆదర్శాలను అనుసరిస్తూ ధర్మపథంలో ముందుకు సాగాలి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, అంగజాల రాజు, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, అంబటి సతీష్, శ్యామ్ రావు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, కంచుపు నరప్ప, రవికుమార్, అనిల్, నాగేంద్ర, రమేష్, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పరిశ్రమలు, పాడి పంటలతో కోవూరు అభివృద్ధి చెందాలి

## శ్రీరామనవమి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్ష

కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని పడుగుపాడు, రాజుపాళెం, జమ్మిపాళెం గ్రామాలలోని



రామాలయాలను సందర్శించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గం పాడి పంటలు పరిశ్రమలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా సత్యం, ధర్మానికి కట్టుబడి ఉండాలన్న సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తుందన్నారు. శ్రీరాముడు ఆచరించి చూపిన జీవన ప్రమాణాలు మనకు ప్రతి దశలోనూ స్ఫూర్తినిస్తాయని ఆమె తెలిపారు. సీతారాముల ఆదర్శ జీవితం భారతీయ కుటుంబ ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, డీసీ శ్రీనివాసులు, ఇరువూరు శ్రీధర్ రెడ్డి, గాదిరాజు అశోక్, కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, కరేటి శీను, గుత్తికొండ వెంకయ్య, పెంచలయ్య, పురుషోత్తం, కరేటి అమరావతి, రాకి, సురేష్ పాల్గొన్నారు.



# జగదభిరాముడు శ్రీరాముడు

## దుగ్గిశెట్టి కోటయ్య వైశ్య సత్రంలో ప్రసాద వితరణ

కోవూరు, (చైతన్యరథం): కోవూరు తాలూకా ఆఫీస్ సెంటర్ లో ఉన్న దుగ్గిశెట్టి కోటయ్య వైశ్య సత్రం ధర్మకర్త దుగ్గిశెట్టి రామమూర్తి, దుగ్గిశెట్టి కోటయ్య వైశ్య సత్రం వద్ద శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం ప్రసాదం వితరణను ఏర్పాటు చేశారు. ఈ ప్రసాదం వితరణను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గుణాలు కలిగిన శ్రీరామ చంద్రుని ఆదర్శాలను మానవులు అందరూ ఆచరించాలని రామాయణ కావ్య ఉద్దేశ్యమన్నారు. లి తండ్రి మాట జవదాటని కుమారుడిగా ఏకపత్నీవ్రతుడిగా, సత్య ధర్మ పాలకుడిగా , ప్రజలందరికీ ఆరాధ్యుడైన శ్రీరాముని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి కోరుకుంటూ శ్రీ రామ నవమి సందర్భంగా ప్రజలందరికీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో సమాచార హక్కు సంఘం జిల్లా అధ్యక్షుడు టి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి



పండుగ సందర్భంగా నగరంలోని గాంధీ బొమ్మ రాయజీ వీధి శ్రీరాముల ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో మూడు, నాలుగు, ఐదు, డివిజన్ల తెలుగుదేశం పార్టీ మహిళా శక్తి క్లస్టర్ ఇంచార్జ్ ఏ మంజుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు కోర్చిన సీతారాముల పవిత్రబంధం ఆదర్శప్రాయమన్నారు. తరతరాలుకు తరగని వెలుగన్నారు. ఆ సీతారాముల ఆశీస్సులు నెల్లూరు నగర అభివృద్ధి ప్రదాత మంత్రి నారాయణకు, కుటుంబ సభ్యులకు మూడు, నాలుగు, ఐదు, డివిజన్ల ప్రజానీకానికి ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవితం సాగించేలా దీవించాలని ఆ సీతారాములని శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేకంగా కోరుకున్నారు.

# కూటమి పాలనలో రామరాజ్యం

### - దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులోని సీతారామ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి – కడియాల లలిత్ సాగర్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఆనాడు రాముడు ధర్మభద్ధ పాలనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ధర్మమార్గంలో ఆనాడు శ్రీరాముడు నడిచారన్నారు. శ్రీరామచంద్రమూర్తి దయతో అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో రామరాజ్యం నడుస్తుంది. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్ర వైపు పరుగులు తీస్తుంది. ప్రజల అభివృద్ధి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వంలో మనం ముందుకు వెళు తున్నాం. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చాలన్న సంకల్పంతో తన కృషి సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, మహిళలు టీడీపీ యువ నాయకులు దారం సుబ్బారావు, చిన్నా, కర్నా శ్రీను, గోపు వెంకటేశ్వర్లు, వాసు, జూల్లి కోటేశ్వరరావు, సంగు ఏడుకొండలు, మధు, క్లస్టర్‌లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## దోర్నాలకు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సత్కారం

నెల్లూరు, (చైతన్యరథం): ఉగాది పండుగ నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ కళాకారుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు చేతుల మీదుగా కళారత్న(హంస) అవార్డు అందుకున్న సినీ, టీవీ నటులు దోర్నాల హరిబాబును శాసనమండలి సభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆదివారం సన్మానించారు.



# బకింగ్‌హామ్ కెనాల్‌పై బ్రిడ్జి ఏర్పాటుకు కృషి

## శ్రీరామ నవమి వేడుకల్లో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి

## కలిసికట్టుగా 2029లో కూడా విజయం సాధిద్దాం

ఉలవపాడు, (చైతన్యరథం): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉలవపాడు మండలం చాకిచర్ల పెద్దపట్టపుపాలెంలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణోత్సవంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీసులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గ్రామస్థుల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్థులనుద్దేశించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ గ్రామానికి వచ్చామని, గెలిచిన తర్వాత శ్రీరామ నవమి వేడుకలకు మళ్లీ వస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇచ్చిన మాట మేరకు శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పెద్దపట్టపుపాలెం గ్రామస్థులు ఎన్నికల్లో తమకు ఎంతో మద్దతు ఇచ్చారని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తెచ్చారన్నారు. బకింగ్ హమ్ కెనాల్‌పై బ్రిడ్జి లేకపోవడంతో సముద్రంలో వేటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ నాడు వెల్లడించారని, అలాగే చెరువు పూడికతీత, కాలువల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారన్నారు. గ్రామస్థుల సమస్యలను తప్పకుండా పరిష్కరించేలా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు. వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, నియోజకవర్గంలో ఇంకా ఎవరికైనా ట్రై సైకిళ్లు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. అనేక అభివృద్ధి పనులు చేపడుతూ.. సుపరిపాలన అందిస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు తమ మధ్య ఉండే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకుని కలిసికట్టుగా ముందుకు సాగితే 2029లో కూడా విజయం మనదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పెద్దపట్టపుపాలెం గ్రామస్థులు గత ఎన్నికల్లో ఎంపీకి, తనకు దాదాపు వెయ్యి ఓట్ల మెజార్టీ ఇచ్చారని, అందుకు గ్రామస్థులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుకునేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వపు దుర్మార్గపు పాలన అంతమై.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రామ రాజ్య పాలన ప్రారంభమైందన్నారు. 30 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామకాపులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పుట్టపర్తిలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, (చైతన్యరథం): శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. కొత్త చెరువు, బుక్కపట్నం లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త చెరువు రామాలయం లో ,చెరువు గట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో , తేరు రథోత్సవానికి, బుక్కపట్నం లో సీతా రాముని కళ్యాణానికి మాజీ మంత్రి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టపర్తి నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ,ఆనాడు శ్రీరాముని పాలనే నేటికీ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈనాడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీరాముని పాలన స్ఫూర్తితో సుపరిపాలన సాగుతోందని





పేర్కొన్నారు. శ్రీరాముని పాలన ప్రపంచానికి ఆదర్శ పాలనగా నిలుస్తుందని అన్నారు. భర్త శ్రీరాముడికి భార్యగా ,గృహిణిగా, పిల్లలకు మాత్రుమూర్తిగా , సీతదేవి ఏ విధంగా ఉండాలో సమాజానికి ఆదర్శ మహిళగా నిలిచారు. సమాజంలో అన్నదమ్ములుగా రామ్ లక్ష్మణ్, భరత శతృఘ్నులు లు ఎలా ఉంటారో చక్కటి ఉదాహరణ గా నిలుస్తారనికొనియాడారు. రాముడికి మంచి స్నేహితుడిగా ,నమ్మిన బంటు,విశ్వాసపాత్రుడిగా ఆంజనేయుడు ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆనాటి తారక రాముడి పాలనే శ్రీరామ రాజ్యంగా సాగిందని, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు, బుక్క పట్నం మండల టీడీపీ కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,సాలెక్కగారి శ్రీనివాసులు, శివ, నాగేంద్ర, భాస్కర్ , భాషా, చింతా మల్లి రెడ్డి, గంగాధర్, బాలు, సుబ్బారెడ్డి, వంశీ సయ్యద్ అహ్మద్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీరాముడి కళ్యాణం

## వేడుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): శ్రీరామ నవమి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులుముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని పలు ఆలయాలను సందర్శించి సీతారాముల స్వామి వార్లను దర్శించుకున్నారు. మొదటగా కంభం మండలం, పెద్ద నల్లకాల్వ గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న కంభం గ్రామంలో నిర్వహించిన నవమి వేడుకల్లో భాగంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శ్రీరామ నవమి గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా అన్నీ రంగాల్లో రాణించాలని, గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని భగవంతున్ని ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### రంగనాయకుని బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక" ను స్థానిక శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక తిరుణాల మహోత్సవాలకు గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు, దూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం జెపి చెరువు గ్రామస్తులు, రాచర్ల మండల నాయకులు, గిద్దలూరు పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ఈవ, ప్రధాన అర్చకులు, ప్గొన్నారు.

# ఆదర్శ పాలనలో నాడు శ్రీరామచంద్రుడు నేడు నారా చంద్రబాబు

## ఎద్దుల బండి పోటీలను వీక్షించిన మంత్రి సవితా , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, గుజరాత్ ఇన్ కమ్ టాక్స్ ఐజీ విశాలవత్

పుట్టపర్తి, (చైతన్యరథం): శ్రీరాముని పాలనే మనకు ఆదర్శం అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గోరంట్ల మండలం కరావుల పల్లి తండా లో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎద్దుల బండి పోటీలకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితా తో పాటు , గుజరాత్ ఇన్ కమ్ టాక్స్ అడిషనల్ డైరెక్టర్ విశాలవత్ , జాయింట్ కమిషనర్ రమేష్, తెలంగాణ సిఐడి డిజిపి నారాయణ నాయక్ ,కర్ణాటక మాజీ మంత్రి పరమేష్ నాయక్‌తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాముని రామరాజ్యం ఏ విధంగా సాగిందో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగుతోందని తెలిపారు . రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంటుందనే





నానుడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్షరాల నిజం చేస్తున్నారని తెలిపారు. హంద్రీ నీవా ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తే మరో కోస్తా ఆంధ్రగా రాయలసీమ ప్రాంతం మారుతుందని పేర్కొన్నారు ఈ శ్రీరామనవమి వేడుకలు అత్యంత అద్భుతంగా నిర్వహించారని నిర్వాహకులు సునీత శంకర్ లాల్ నాయక్ శ్రీనివాస్ నాయక్ గ్రామస్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టీడీపీ కన్వీనర్ విజయకుమార్, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ నాయక్, వైస్ ఎంపీపీ బొమ్మయ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాముని సన్నిధిలో మండిపల్లి హరిత

సంబేపల్లి, (చైతన్యరథం): శ్రీరామనవమి పండుగ సందర్భంగా సంబేపల్లి మండలం, రాజవారిపల్లెలో శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో మండిపల్లి , టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి కోదండరామ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం

## పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు

నెల్లూరు, చైతన్యరథం): చిన్నబజారు , పణుతులవారి వీధిలో , వరద వీధి, పాలబూత్ సెంటర్ 46, 47 డివిజన్లలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ రోజు శ్రీరామనవమి సందర్భంగా , టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, కొరడా వీధి, పాల బూత్ సెంటర్ చిన్నబజారు, పణుతుల వారి వీధిలో మువ్వల రాంబాబు ఆద్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నేపథ్యంలో ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి యేటా చిన్న బజారు ఎంతో ఘనంగా నిర్వహంచే సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు. సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ప్రతి






ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆర్ధికంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా నెల్లూరు నగర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, పెద్దలు, అందరూ స్వామి వారి కళ్యాణంను తిలకించి తీర్ధ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్, కల్వకుంట భాస్కర్, కంచి కృష్ణ , వీరమల్లు చంద్ర కంచి కిరణ్, రాధాకృష, వేలూరు మునికృష్ణ, పిన్నిటి నాగ తేజ సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య, పర్యాటకాభివృద్ధికి పాంబన్ వంతెన దోహదం

## - వంతెన ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని మోదీ







రామేశ్వరం: భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెన దేశవ్యాప్తంగా వాణిజ్యం, ఆర్థిక వృద్ధి పెరగడానికి దోహదపడుతుందని, తమిళనాడులో పర్యటకాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా తమిళనాడు కోస్తాతీరం రామేశ్వరంలో రూ.8.300 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను కూడా ప్రధాని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఇది చాలా ప్రత్యేకమైన రోజు అన్నారు. రూ.8,300 కోట్ల అభివృద్ధి ప్రాజక్టులను ప్రారంభించే అవకాశం నాకు లభించింది. రైలు, రోడ్డు ప్రాజెక్టులతో తమిళనాడుకు మరింత అనుసంధానం పెరుగుతుంది. తమిళనాడు సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా నా అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అభివృద్ధి భారతం (వికసిత్ భారత్)లో తమిళనాడు కీలక పాత్ర పోషిస్తోందని, పాంబన్ రైల్వే వంతెనపై కొత్త రైలు సర్వీసుతో రామేశ్వరం, చెన్నై, దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానం పెరుగుతుందని చెప్పారు. ఇందువల్ల తమిళనాడులో వాణిజ్యంతో పాటు పర్యాటకరంగం అభివృద్ధి చెందుతుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమిళనాడు అభివృద్ధితో దేశ సర్వతోముఖాభివృద్ధి సాకారమవుతుందన్నారు.

### నిధులు పెంచినా నిందలే

ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ కేంద్రం నుంచి తమిళనాడుకు వచ్చే నిధులు పెంచినప్పటికీ.. ఈ రాష్ట్రంలో కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామన్నారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే.. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందన్నారు. రామేశ్వరంలోని పాంబన్ వంతెన ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన.. డీఎంకే ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని.. తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

### ఇంజనీరింగ్ అద్భుతం

21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం 'పాంబన్ వంతెన' అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయవృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు. మా ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించింది. ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకాశ్మీర్లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై.. దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలో.. దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ లిఫ్ట్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి అని మోదీ పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఎంతో పురోగతి సాధించిందన్నారు.

పాంబన్ వంతెన ప్రారంభంతో పాటు, వంతెన కిందుగా ప్రయాణించిన కోస్ట్ గార్డ్ నౌకకూ పచ్చజెండా ఊపారు. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, తమిళనాడు ఆర్థికశాఖ మంత్రి తంగం తెన్నరసు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఇది. సముద్రంలో 2.08 కి.మీ. పొడవు ఉండే ఈ వంతెన దిగువన ఓడల రాకపోకలకు వీలుగా కీలకమైన వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో దీన్ని నిర్మించారు. 2019 మార్చి 1న ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, 2020లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్వీఎన్ఎల్) పనులు చేపట్టి, నాలుగేళ్లలో పూర్తి చేసింది. ఈ క్రమంలోనే రామేశ్వరం తాంబరం ప్రత్యేక రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది కొత్త వంతెన మీదుగా పరుగులు తీసింది. రైల్లో విద్యార్థులు, ఇతర ప్రయాణికులు సందడి చేశారు.

### సీఎం స్టాలిన్ గైర్హాజర్

తమిళనాడులో ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన పాంబన్ వంతెన ప్రారంభ కార్యక్రమానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. తమిళనాడులోని రామేశ్వరంలో కొత్త పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించిన సమయంలోనే.. మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

---

### ప్రధాని శ్రీలంక పర్యటన ప్రభావం

# భారత జాలర్లకు విముక్తి



కొలంబో: ప్రధాని నరేంద్ర మోదీ శ్రీలంక పర్యటన ఫలితంగా ఆ దేశంలో బందీలుగా ఉన్న భారత జాలర్లకు విముక్తి కలిగింది. మత్స్యకారుల విషయంలో భారత్, శ్రీలంకల మధ్య తరచూ వివాదాలు తలెత్తుతుంటాయి. తమ జలాల్లో వేట సాగిస్తున్నారంటూ భారత జాలర్లను కొలంబో నౌకాదళ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన శ్రీలంక పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య మత్స్యకారుల వివాదాలకు మానవతా దృక్పథంతో పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని చెప్పిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నడుమే సుహృద్భావ చర్యగా భారత్‌కు చెందిన 11 మంది జాలర్లను ఆదివారం శ్రీలంక విడుదల చేసింది. శ్రీలంక పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ అధ్యక్షుడు కుమార దిసనాయకేతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే యూఏఈతో కలిసి ట్రింకోమలిని ఇందన కేంద్రంగా అభివృద్ధి చేయడం, పవర్‌గ్రిడ్ ద్వారా అనుసంధానత వంటివి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. శ్రీలంక నిర్బంధంలో ఉన్న భారత మత్స్యకారుల్ని, వారి పడవల్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీ కోరారు. ఆదివారం దిసనాయకేతో కలిసి అనురాధపురలోని జయశ్రీ మహా బోధిని సందర్శించారు. అనంతరం మహో- ఒమన్‌తాయ్ మధ్య అప్‌గ్రేడ్ చేసిన రైల్వేలైన్‌ను దిసనాయకేతో కలిసి ప్రారంభించారు. అనంతరం భారత్‌కు పయనమయ్యారు. తన పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఊతం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

మోదీ రామసేతు సందర్శన

శ్రీలంక నుంచి తిరుగు ప్రయాణంలో భాగంగా ప్రధాని మోదీ విమానం నుంచి రామసేతును సందర్శించారు. 'ఎక్స్' వేదికగా సంబంధిత వీడియోను పోస్ట్ చేశారు. "శ్రీలంక నుంచి తిరిగి వస్తుండగా.. రామసేతును దర్శించే భాగ్యం కలిగింది. అయోధ్యలో బాలరాముడికి సూర్య తిలకం సమయంలోనే ఇది జరగడం విశేషం. ఈ రెండింటిని చూసిన అదృష్టం నాకు దక్కింది" అని పేర్కొన్నారు.

---

# సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



మధురై: ప్రముఖ వామపక్ష పార్టీ సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభల్లో ఆయనను కొత్త సారథిగా ఎన్నుకున్నారు. గతేడాది సీతారాం ఏచూరి మృతి అనంతరం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీంతో పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్ నేత ప్రకాశ్ కారత్ వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

85మందితో కేంద్రకమిటీ ఎన్నిక

ఈ నేపథ్యంలో మదురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభలు ఆదివారంతో ముగిశాయి. ఈ మహాసభలో 85మంది సభ్యులతో పార్టీ కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు. నూతన కేంద్ర కమిటీ.. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీని, 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరోను ఎన్నుకుంది. కేంద్రకమిటీలో 20శాతం మంది మహిళలే ఉండటం విశేషం. సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి రేసులో సీనియర్ నేతలు ఎంఏ బేబీ, అశోక్ ధవలే, మహమ్మద్ సలీం, బి.వి. రాఘవులు, బృందా కారాత్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి.


1954లో కేరళలోని ప్రాక్కుళంలో పి.ఎం. అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు ఎంఏ బేబీ జన్మించారు. విద్యార్థి దశలో కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ప్రస్తుతం ఎస్ఎఫ్ఎ)లో చేరికతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఎఐ, డీవైఎఫ్ఐ లలో పలు స్థాయిల్లో పోరాటాల్లో చురుగ్గా పనిచేశారు. 1986 నుంచి 1998 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత కుందర నియోజకవర్గం నుంచి 2006 నుంచి 2016వరకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే 2006 నుంచి 2011వరకు కేరళ విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. 2012 నుంచి సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఎంఏ బేబీకి భార్య బెట్టీ లూయిస్, తనయుడు అశోక్ బెట్టీ నెల్సన్ ఉన్నారు.

# భూకంప బాధిత మయన్మార్‌కు భారత్ మరింత సాయం



న్యూఢిల్లీ: ఇటీవల భారీ భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ ఆపన్న హస్తం అందిస్తోంది. భూకంపం ధాటికి మయన్మార్‌లోని మాండలే, నేపిదా నగరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే సహాయక చర్యల విషయంలో ఇప్పటికే 'ఆపరేషన్ బ్రహ్మ'ను ప్రారంభించిన భారత్ తాజాగా మరింత సామగ్రిని మయన్మార్‌కు తరలించింది. 31 టన్నుల సామగ్రితో కూడిన సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానం ఆదివారం మయన్మార్‌కు బయల్దేరింది. భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఆపరేషన్ బ్రహ్మలో భాగంగా 31 టన్నుల మానవతా సాయంతో కూడిన సీ-17 వాయుసేన విమానం మయన్మార్‌కు బయల్దేరింది.. మాండలేలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భారత ఆర్మీ ఆసుపత్రికి అవసరమైన సామగ్రిని కూడా అక్కడికి చేరవేశామని జైశంకర్ ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా.. భారత సైన్యం ఆధ్వర్యంలోని ఫీల్డ్ ఆస్పత్రి భూకంప క్షతగాత్రులకు తన సేవలను కొనసాగిస్తోంది. మొత్తం 118 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. గత నెల 28న సంభవించిన భూకంపం దెబ్బకు మయన్మార్ కుదేలైంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా మృతి చెందినవారి సంఖ్య 3 వేలు దాటేసింది. ఈ క్రమంలో సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకువచ్చాయి. భారత్ 'ఆపరేషన్ బ్రహ్మ' పేరుతో పెద్దఎత్తున మానవతా సాయాన్ని పంపిస్తోంది. ఇందులో భాగంగానే భారత నౌకాదళానికి చెందిన 'ఐఎన్ఎస్ ఘరియాల్' వందల టన్నుల ఆహారాన్ని శనివారం తిలావా ఓడరేవుకు చేర్చింది. మరోవైపు క్వాడ్ దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్‌లు మయన్మార్‌ను ఆదుకునేందుకు శుక్రవారం 20 మిలియన్ డాలర్ల మానవతా సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఆఫ్రికన్ల వీసాల రద్దుకు అమెరికా చర్యలు



వాషింగ్టన్: ఆఫ్రికా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆగ్రహం వచ్చింది. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి డొనాల్డ్ ట్రంప్ .. అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలో ఉంటున్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అక్రమంగా అమెరికాకు వచ్చిన ఆఫ్రికా పౌరులను ఇటీవల వారి దేశాలకు తిరిగి పంపారు. అయితే వారిని స్వీకరించడానికి పలు ఆఫ్రికా దేశాలు నిరాకరించాయి. దీంతో ట్రంప్ కన్నెర్ర చేశారు. అమెరికాలోని ఆయా దేశాల పౌరులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి వీసాలను ట్రంప్ యంత్రాంగం రద్దు చేస్తోంది. ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలును వేగవంతం చేసే ప్రయత్నాలలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో శనివారం ప్రకటించారు.

డిపోర్టేషన్ విషయంలో తన ప్రవర్తన మార్చుకొని.. సమస్యను పరిష్కరించే వరకు దక్షిణ సూడాన్‌కు చెందిన వారి వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేశామని.. కొత్త వీసాల జారీ ప్రక్రియను నిలిపివేస్తున్నామని మార్కో రూబియో ప్రకటించారు. దీంతో అక్కడి పౌరులు ఎవరూ వీసాపై అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదన్నారు. దక్షిణ సూడాన్ పాస్‌పోర్టులకు, అమెరికాలో ఉన్న అన్ని వీసాలకు కూడా విలువలేదు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. దక్షిణ సూడాన్ పౌరులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ పరిపాలన విధానానికి దక్షిణ సూడాన్ సహకరించినప్పుడు మాత్రమే ఈ కఠిన నియమాలను సమీక్షిసామని ఆయన పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు ఎనిమిది వేల మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్లు ఆ దేశం వెల్లడించింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా.. మరికొందరు జైళ్లలో, ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది. కొందరు విదేశీ విద్యార్థులు జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్నట్లు గుర్తించి.. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ అమెరికా విదేశాంగ శాఖ వారికి మెయిల్స్ పంపింది. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన విద్యార్థులకు కూడా ఈ హెచ్చరిక సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్, అమెరికా జాతీయచట్టంలోని సెక్షన్ 221 ప్రకారం వారి వీసాలు రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

# బ్రిటన్ జలాంతర్గాములపై రష్యా నిఘా?



లండన్: బ్రిటన్‌కు సంబంధించిన అణు జలాంతర్గాములపై రష్యా నిఘా పెట్టిందా? రహస్య సెన్సర్లతో జలాంతర్గాముల కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతోందా? బ్రిటన్ జలాంతర్గాములను ట్రాక్ చేసేందుకు రహస్య సెన్సర్లను రష్యా మోహరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. బ్రిటన్ చుట్టుపక్కల ఉన్న జల మార్గాల్లో కొన్ని రహస్య పరికరాలను ఆ దేశానికి చెందిన రాయల్ నేవీ గుర్తించింది. దీంతో మాస్కో తమపై నిఘా పెట్టిందని బ్రిటన్ ఆరోపిస్తోంది.

అణు క్షిపణులను ప్రయోగించగలిగే నాలుగు వాన్‌గార్డ్- క్లాస్ జలాంతర్గాములతో సహా బ్రిటన్ మౌలిక సదుపాయాల్లోని ప్రధాన భాగాల విధ్వంసానికి రష్యా కుట్ర పన్నుతోందనే ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. దీన్ని జాతీయ ముప్పుగా బ్రిటన్ సైనిక అధికారులు అభివర్ణిస్తున్నారు. తాజా పరిణామాలపై బ్రిటన్‌కు చెందిన ఒక సీనియర్ సైనిక అధికారి మాట్లాడుతూ.. అట్లాంటిక్ సముద్రంలో నిఘా, గూఢచర్య కార్యకలాపాలు జరుగుతున్నాయనటంలో ఎలాంటి సందేహం లేదు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినప్పటి నుంచి ఇది కొనసాగుతోంది. ప్రస్తుతం ఇది మరింత వేడెక్కింది. రష్యా కార్యకలాపాలు అసాధారణ రీతిలో ఉన్నాయని పేర్కొన్నారు.

రష్యా చేపట్టిన ఈ ఆపరేషన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 'గ్రే జోన్' యుద్ధతంత్ర వ్యూహంలో భాగమని బ్రిటన్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా సముద్ర గర్భంలోని కేబుల్స్, పైప్‌లైన్లు, ఇతర కీలక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని అప్రకటిత యుద్ధానికి పాల్పడడమే వారి టార్గెట్ అన్నారు. గత 15 నెలల్లో బాల్టిక్ సముద్రంలో 11 కమ్యూనికేషన్ కేబుల్స్, రహస్య నిఘా పరికరాలు దెబ్బతిని బ్రిటన్ తీర ప్రాంతానికి కొట్టుకొచ్చినట్లు న్యూయార్క్ పోస్ట్ పేర్కొంది. అయితే.. తాజాగా సముద్రగర్భ కమ్యూనికేషన్ లైన్ల వద్ద మానవరహిత రష్యన్ సముద్ర డ్రోన్లను బ్రిటన్ సైన్యం గుర్తించింది. ఈ కేబుల్స్ ఆధారంగానే మిగిలిన ప్రపంచానికి బ్రిటన్ అనుసంధానమవుతుంది. ఇక్కడున్న 60 ఇంటర్నెట్ కేబుల్స్‌లో కొన్నింటి గురించి ప్రజలకు తెలియదని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. బ్రిటన్ జలాల్లో రష్యా నావికాదళ ఉనికి విషయం కొత్తదేమీ కాదు. కానీ, దేశ సముద్రగర్భంలో మౌలిక సదుపాయాలను రక్షించడానికి మా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాం. రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రైవేట్ టెక్, ఇంధన సంస్థల నుంచి ఆర్థిక సాయం కోరుతున్నామని పేర్కొన్నారు.

# బ్రిటన్ ఎంపీలను నిర్బంధించిన ఇజ్రాయెల్



టెల్‌అవీవ్: ఇజ్రాయెల్‌కు వెళ్లిన ఇద్దరు బ్రిటన్ ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించారు. దీనిపై బ్రిటన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇజ్రాయెల్ చర్యను బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా పరిగణించారు. ఈ మేరకు పలు మీడియాల్లో కథనాలు వెలువడ్డాయి.

బ్రిటన్‌లో అధికార లేబర్ పార్టీకి చెందిన ఎర్లీ, వుడ్లీ నియోజకవర్గాల ఎంపీ యువాన్ యాంగ్, షెఫీల్డ్ సెంట్రల్ ఎంపీ అబ్తిసామ్ మొహమ్మద్ శనివారం ఇజ్రాయెల్‌కు వెళ్లారు. వారిని ఇజ్రాయెల్ అధికారులు అడ్డుకుని నిర్బంధించారు. అనంతరం కొంత సమయం తర్వాత విడిచిపెట్టారు. తమ భద్రతా దళాల కార్యకలాపాల వివరాలు సేకరించి, తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఆ ఎంపీలు వచ్చారని ఇజ్రాయెల్ ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు తెలిపారు.

ఈ చర్యపై డేవిడ్ లామీ స్పందిస్తూ.. ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వానికి తెలియజేశా. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ, గాజాలో శాంతి నెలకొల్పడం వంటి అంశాలకు సంబంధించిన చర్చలపైనే మా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ అనవసర అనుమానాలతో గందరగోళం సృష్టిస్తోందన్నారు.

# కెనడా పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డ దుండగుడు

ఒట్టావా: కెనడా పార్లమెంటు భవనాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు ఒట్టావా పోలీసులు వెల్లడించారు. శనివారం ఆ భవనంలోకి గుర్తు తెలియని దుండగుడు ప్రవేశించడంతో ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా పార్లమెంట్ హిల్‌లోని తూర్పు బ్లాక్ లోకి ప్రవేశించిన దుండగుడు రాత్రంతా లోపలే ఉన్నాడన్నారు. అయితే, అతడి వద్ద ఆయుధాలు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. శనివారం రాత్రి ఓ వ్యక్తి పార్లమెంట్ భవనంలోకి చొరబడడం గుర్తించిన అధికారులు అప్రమత్తమయ్యారు. భవనం చుట్టూ పోలీసులను మోహరించారు. తూర్పు బ్లాక్‌లో ఉన్న సిబ్బంది మొత్తం ఒకే గదిలోకి చేరుకొని తాళాలు వేసుకోవాలని సూచించారు. భవనంలోని పలు ప్రదేశాలను మూసివేసి కదలికలను నిషేధించారు. పార్లమెంటుకు సమీపంలోని రోడ్లు మూసివేస్తున్నామని.. ప్రజలెవరూ అటువైపు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఉదయం దుండగుడిని అరెస్ట్ చేశామని.. దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఈ నెల 28న జరగనున్న ముందస్తు ఎన్నికల నేపథ్యంలో కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ గత మార్చి 23న పార్లమెంటును రద్దు చేశారు. ఈ ఏడాది అక్టోబర్ 27న జరగాల్సిన ఎన్నికలను దాదాపు ఆరు నెలలకు ముందుగానే నిర్వహిస్తున్నారు. ఇవి సమీపిస్తున్న వేళ పార్లమెంట్ భవనంలోకి దుండగుడు ప్రవేశించడంపై అధికారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అపహరించడానికి దుండగుడు యత్నించి ఉంటాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్పోర్ట్స్
చైతన్యరథం

# సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంప ముంచిన హైదరాబాదీ!

- నిప్పులు చెరిగిన లోకల్ భాయ్ సిరాజ్.. తేలిపోయిన ఆరెంజ్ ఆర్మీ
- కష్టం మీద 8 వికెట్లకు 152 పరుగులు చేసిన ఎస్ఆర్‌హెచ్
- మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి గెలిచిన గుజరాత్ టైటాన్స్
- హైదరాబాద్‌కు వరుసగా నాలుగో పరాజయం






హైదరాబాద్: ఐపీఎల్– 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఆరెంజ్ ఆర్మీ ఓటమిపాలైంది. గుజరాత్ టైటాన్స్‌తో ఉప్పల్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. మరోసారి పేలవ బ్యాటింగ్ సన్‌రైజర్స్ కొంపముంచింది. గుజరాత్ టైటాన్స్ పేసర్, హైదరాబాద్‌కే చెందిన లోకల్ భాయ్ మహమ్మద్ సిరాజ్(4/17) కెరీర్ అత్యుత్తమ ప్రదర్శనతో సన్‌రైజర్స్ పతనాన్ని శాసించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి(34 బంతుల్లో 3 ఫోర్లతో 31), హెన్రిచ్ క్లాసెన్(19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27) టాప్ స్కోరర్లుగా నిలవగా.. ప్యాట్ కమిన్స్(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) చివర్లో మెరుపులు మెరిపించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(4/17) నాలుగు వికెట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ వెన్ను విరిచాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిషోర్ రెండేసి వికెట్లు తీసారు.

అనంతరం గుజరాత్ టైటాన్స్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(43 బంతుల్లో 9 ఫోర్లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వాషింగ్టన్ సుందర్(29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 49), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(16 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. సన్‌రైజర్స్ బౌలర్లలో మహమ్మద్ షమీ(2/28) రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్ ఓ వికెట్ పడగొట్టాడు.

చెలరేగిన సుందర్, గిల్..

స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ టైటాన్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే సాయి సుదర్శన్(5)ను మహమ్మద్ షమీ పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే జోస్ బట్లర్(0)ను ప్యాట్ కమిన్స్ డకౌట్ చేశాడు. దాంతో మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందని అంతా అనుకున్నారు. కానీ వాషింగ్టన్ సుందర్, శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడారు. దాంతో గుజరాత్ టైటాన్స్ పవర్ ప్లేలో 2 వికెట్లు కోల్పోయి 48 పరుగులే చేసింది. సాధికారికంగా బ్యాటింగ్ చేసిన జోడీ.. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది.


సుందర్ ఔటైనా..

90 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన గిల్, సుందర్ జోడీని షమీ విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన వాషింగ్టన్ సుందర్(49)ను అనికేత్ వర్మ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. అయితే ఈ క్యాచ్ అందుకునే క్రమంలో బంతి నేలకు తాకినట్లు కనిపించింది. కానీ అంపైర్ మాత్రం అనికేత్ వర్మ చేతి వేళ్ల బాల్ కింద ఉన్నాయని చెప్పి ఔటిచ్చాడు. తరువాత షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(23 నాటౌట్) సాయంతో శుభ్‌మన్ గిల్ గుజరాత్‌ను విజయం దిశగా నడిపించాడు. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అనంతరం దూకుడుగా ఆడాడు. రూథర్ ఫోర్డ్ సైతం బౌండరీలు బాదడంతో గుజరాత్ విజయం లాంఛనమైంది.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. లోకల్ భాయ్ మహమ్మద్ సిరాజ్ తొలి ఓవర్‌లోనే రెండు వరుస బౌండరీలతో దూకుడు కనబర్చిన ట్రావిస్ హెడ్.. చివరి బంతికి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్(17)తో కలిసి అభిషేక్ శర్మ(18) దూకుడుగా ఆడాడు. కానీ అతని దూకుడుకు సిరాజ్ బ్రేక్ వేసాడు. క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో పవర్ ప్లేలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 వికెట్లు కోల్పోయి 45 పరుగులు చేసింది. ఆచితూచి ఆడుతున్న ఇషాన్ కిషన్(17)ను ప్రసిద్ధ్ కృష్ణ పెవిలియన్ చేర్చాడు.

తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన హెన్రిచ్ క్లాసెన్(27) దూకుడుగా ఆడాడు. మరో ఎండ్‌లో నితీష్ ఆచితూచి ఆడినా క్లాసెన్ తనదైన షాట్లతో అలరించాడు. 50 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని సాయి కిషోర్ విడదీసాడు. స్టన్నింగ్ డెలివరీతో క్లాసెన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్‌లోనే నితీష్ కుమార్ రెడ్డి(31)ని కూడా సాయి కిషోర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కామిందు మెండిస్(1) తీవ్రంగా నిరాశపర్చగా.. అనికేత్ వర్మ(18)ను సిరాజ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. సిమర్జిత్ సింగ్‌ను క్లీన్ బౌల్డ్ చేసి సిరాజ్ తన ఖాతాలో నాలుగో వికెట్ వేసుకున్నాడు. క్రీజులోకి వచ్చిన షమీ సాయంతో ప్యాట్ కమిన్స్ జట్టు స్కోర్‌ను 150 పరుగులు దాటించాడు.

## కావ్య మారన్ అసహనం!



ఓపెనర్లు ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్‌లు పేలవ షాట్లతో పెవిలియన్ చేరడంతో సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ యజమాని కావ్య మారన్ తీవ్ర అసహనానికి గురైంది. మీకేం పుట్టింది..రా అయ్యా.. ఒక్కడైనా సరిగ్గా ఆడటం లేదు.. అన్నట్లుగా ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె రియాక్షన్స్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

గతేడాది సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస విజయాలతో ఎగిరి గంతేసిన కావ్య మారన్.. ఈ సీజన్‌ను విధ్వంసకర బ్యాటింగ్‌తో ఘనంగా ప్రారంభించడంతో తెగ సంతోషం వ్యక్తం చేసింది. కానీ తర్వాతి నాలుగు మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ దారుణంగా విఫలమవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతోంది. కావ్య మారన్‌తో పాటు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు కూడా తీవ్ర నిరాశకు గురవుతున్నారు. చెత్త బ్యాటింగ్‌తో ఐపీఎల్ క్వీన్ అయిన కావ్య మారన్ మనసును నొప్పిస్తున్నారని మండిపడుతున్నారు. కావ్య పాప ముఖంలో చిరు నవ్వు మాయమైందని కామెంట్ చేస్తున్నారు.

# ధోని సత్తా అయిపోయింది.. త్వరలో కామెంట్రీ బాక్స్‌లో చేరాలి



ఎంఎస్ ధోని రిటైర్డ్ అవ్వాల్సిన సమయం వచ్చిందంటూ సీఎస్కే మాజీ ఓపెనర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2025లో సీఎస్కే, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగినప్పుడు కామెంటరీ బాక్స్ లో ఉన్న మాథ్యూ హేడెన్ ఈ మేరకు వ్యాఖ్యానించాడు. ధోని ఇప్పటికైనా ఈ విషయాన్ని గ్రహించాలని లేకుంటే సీఎస్కేకు ప్రమాదం అంటూ సూచనలు చేశాడు. ఎంఎస్ ధోని పేలవమైన ఫామ్ గురించి హేడెన్ మాట్లాడుతూ.. ఈ సీజన్ లో ధోని తన జట్టుకు మ్యాచ్ లను పూర్తి చేయడంలో విఫలమయ్యాడని అన్నాడు. ధోని క్రికెట్ కెరీర్ ఇప్పుడు ముగింపు దశకు చేరుకుందని భావించాడు.

ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఎంఎస్ ధోని 26 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 30 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నెమ్మదిగా బ్యాటింగ్ చేసినందుకు హేడెన్ ఎంఎస్ ధోనిని విమర్శించాడు. రన్ రేట్ వేగంగా పెరుగుతున్నప్పటికీ ఎంఎస్ ధోని, విజయ్ శంకర్ వేగంగా స్కోరు చేయలేకపోయారని చెప్పాడు. ధోని ఇప్పుడు క్రికెట్ వదిలి కామెంటరీ బాక్స్ వద్దకు వచ్చి అతనితో కూర్చోవాలని మాథ్యూ హేడెన్ సెటైర్ విసిరాడు. ఇప్పటికే లేట్ అయిందని, త్వరగా వచ్చెయ్ అంటూ హేడెన్ మాట్లాడాడు. రాజస్థాన్ రాయల్స్‌పై మ్యాచ్ తర్వాత కూడా ఎంఎస్ ధోనిపై ఇలాంటి వ్యాఖ్యలే చేయడం గమనార్హం.

మాథ్యూ హేడెన్ ఇలా అన్నాడు..

"ఈ మ్యాచ్ తర్వాత ఎంఎస్ ధోని మన కామెంటరీ బాక్స్‌కి రావాలి. ఇప్పుడు ఎంఎస్ ధోని తన క్రికెట్ టచ్ కోల్పోయాడు. ధోని క్రికెట్ కెరీర్ ముగిసింది. చెన్నై సూపర్ కింగ్స్ ఇంకా ఆలస్యం చేయకముందే ధోనినే దీన్ని అంగీకరించాలి" అని మాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించాడు.

ఐపీఎల్ 2025లో ఇప్పటివరకు ఎంఎస్ ధోని ప్రదర్శన ఇలా..

ఈ సీజన్ లో ఎంఎస్ ధోని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. ఎంఎస్ ధోని ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 138.18 స్ట్రైక్ రేట్ తో మొత్తం 76 పరుగులు చేశాడు. ధోని అత్యుత్తమ స్కోరు 30 పరుగులు.. కానీ ఆ స్కోరును 16 బంతుల్లో చేశాడు. ఈ సీజన్‌లో సీఎస్కే ముంబై ఇండియన్స్ పై ఏకైక విజయాన్ని సాధించింది. ఆ మ్యాచ్ లో ధోని కేవలం రెండు బంతులు మాత్రమే ఆడి ఏమి పరుగులు చేయకుండానే నాటౌట్ గా నిలిచాడు. ఆర్సీబీపై ధోని 30 పరుగులు చేశాడు. కానీ ఆ తర్వాత జట్టుకు చివరి 28 బంతుల్లో 98 పరుగులు అవసరం. అది చాలా కష్టం.

రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో 25 బంతుల్లో 54 పరుగులు అవసరం అయినప్పుడు ధోని క్రీజులోకి వచ్చాడు. 11 బంతుల్లో 16 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో జట్టుకు 56 బంతుల్లో 110 పరుగులు చేయాల్సి ఉంది. ఆ సమయంలో ధోని బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ సమయంలో ధోని, విజయ్ శంకర్ క్రీజులో ఉన్నారు. కానీ వారిద్దరూ త్వరగా పరుగులు సాధించడానికి ప్రయత్నించలేదు. ఈ మ్యాచ్ లో ధోని 26 బంతుల్లో 30 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. విజయ్ శంకర్, ధోని చివరివరకు క్రీజులోనే ఉన్నారు.. కానీ సీఎస్కేకు ఓటమి తప్పలేదు.

చైతన్య రథం
సినిమా
సోమవారం 7 ఏప్రిల్ 2025 



# మాలీవుడ్‌లో నంబర్ వన్ గ్రాసర్‌గా ఎల్.2


వందేళ్ల పైబడిన భారతీయ సినిమా చరిత్రలో మలయాళ సినీపరిశ్రమకు దశాబ్దాలుగా ప్రత్యేక గుర్తింపు ఉంది. జాతీయ అవార్డులు కొల్లగొట్టడంలో, క్రిటిక్స్ మెప్పు పొందడంలో ఈ పరిశ్రమ తర్వాతే. మంచి కథ కంటెంట్‌తో ఆకట్టుకునే సినిమాలను మాలీవుడ్ సృజనాత్మక దర్శకులు అందించారు. అయితే మాలీవుడ్ కమర్షియల్‌గా భారీ సంచలనాలు నమోదు చేయలేదనే చెప్పాలి.

ఇప్పటికీ మలయాళ చిత్రసీమలో 500 కోట్ల క్లబ్ సినిమా లేదు. కేవలం 200 కోట్ల క్లబ్ వరకే పరిమితమైంది. 200 కోట్లు అంతకుమించి వసూలు చేసిన సినిమాలు మాలీవుడ్ లో రెండే రెండు ఉన్నాయి. వాటిలో ఒకటి ఇటీవలే విడుదలైన ఎల్ 2 ఎంపురాన్ కాగా, మరొకటి మంజుమ్మెల్ బోయ్స్. ఎల్.2 ఎంపురాన్ ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల గ్రాస్ అందుకోగా, మంజుమ్మెల్ బోయ్స్ 242 కోట్లు వసూలు చేసింది. ప్రపంచ బాక్సాఫీస్ అంచనాల ఆధారంగా అత్యధిక వసూళ్లు చేసిన మలయాళ చిత్రాలలో టాప్ 10 ర్యాంకింగ్స్‌ని చూస్తే ఇలా ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు చేసిన మలయాళ చిత్రాలలో 200 కోట్ల క్లబ్‌లో రెండు సినిమాలు చేరగా, 100 కోట్ల క్లబ్‌లో కేవలం 10 సినిమాలు మాత్రమే ఉన్నాయి. వాటి జాబితా వివరాలు ఇలా ఉన్నాయి.

ఎల్.2: ఎంపురాన్ రూ.250 కోట్లు (2025), మంజుమ్మెల్ బాయ్స్ రూ.242 కోట్లు (2024), 2018 రూ.177 కోట్లు (2023), ది గోట్ లైఫ్ రూ.158.50 (2024), ఆవేశం రూ.156 కోట్లు (2024), పులిమురగన్ రూ.152 కోట్లు (2016), ప్రేమలు -136.25 కోట్లు (2024), లూసిఫెర్ రూ.127 కోట్లు (2019), మార్కో రూ.115 కోట్లు (2024), ఎఆర్ఎం. 106.755 కోట్లు (2024).

## బ్లో అప్



శ్రీలీల

## అనన్య నాగళ్ళకి పెరుగుతున్న డిమాండ్..



మన టాలీవుడ్ సినిమా దగ్గర నార్మల్ సహాయక పాత్రలో చిన్న చిన్న పాత్రలకి తెలుగు హీరోయిన్స్ ని తీసుకోవడం కూడా గగనం గానే మారింది. అయితే ఇలాంటి పరిస్థితులని అధిగమించి కొందరు తెలుగు అమ్మాయిలు తమ సత్తా చాటుతున్నారు. ఇలా ఇపుడు తెలుగులో మంచి డిమాండ్ పెంచుకుంటున్న హీరోయిన్స్ లిస్ట్ లో అనన్య నాగళ్ళ కూడా చేరింది.

వకీల్ సాబ్ లో చేసాక మంచి గుర్తింపు అందుకున్న ఈ తెలుగమ్మాయి అక్కడ నుంచి లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేయడం స్టార్ట్ చేసింది. టాలీవుడ్ లో నిలదొక్కుకోవడానికి చాలా కష్టపడింది కానీ ఎట్టకేలకి తాను అనుకున్నది సాధించే దిశగా ఇపుడు వెళుతుంది అని చెప్పవచ్చు. మెయిన్ గా 5 కోట్ల మేర బడ్జెట్ ఉన్న మిడ్ రేంజ్ నిర్మాతల అందరి సినిమాలకి కూడా అనన్య మొదటి ఛాయిస్ గా నిలవడం విశేషం. ఇలా ఇటీవల తంత్ర, పొట్టేల్ సహా శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ లాంటి సినిమాలు చేసి సత్తా చాటింది. ఇక ఇవి పక్కన పెడితే ఇపుడు తాను టాలీవుడ్ నుంచి బాలీవుడ్ లోకి వెళుతుందంట. అది కూడా లీడ్ పాత్రలో అనన్య ఎంపిక అయినట్టు తెలుస్తుంది. దీనితో తనకి ఇపుడు డిమాండ్ ఏ రీతిలో పెరుగుతుంది అనేది అర్థం చేసుకోవచ్చు. మరి అనన్య మరిన్ని సినిమాలు చేస్తూ తెలుగు హీరోయిన్ గా మరిన్ని

## 'శ్రీలీల' చేయి లాగిన ఆకతాయిలు !

*యంగ్ బ్యూటీ శ్రీలీలకు చేదు అనుభవం ఎదురైంది. షూట్ అనంతరం తిరిగి వస్తున్న సమయంలో కొంతమంది ఆకతాయిలు అత్యుత్సాహం కనబరిచి.. గుంపులో ఓ వ్యక్తి ఆమె చేయి పట్టుకుని బలవంతంగా లాగారు. దీంతో, శ్రీలీల వారి వైపు ఒరిగిపోయింది. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైన విషయం తెలిసిందే. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ప్రేమ కథా చిత్రంలో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది.*

*కాగా ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఈ సినిమా షూట్ లో భాగంగా చిత్రబృందం ఇటీవల డార్జిలింగ్‌కు వెళ్లింది. చిత్రీకరణ అనంతరం కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఆమె తిరిగి వస్తుండగా.. వారిని చూసేందుకు స్థానికులు, అభిమానులు ఆసక్తి చూపిస్తూ ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే శ్రీలీల చేయి పట్టుకుని లాగారు. చుట్టూ బాడీగార్డులు వారిని సంరక్షిస్తున్నా.. గుంపులో నుంచి కొంతమంది ఆకతాయిలు ఆమె చేయి పట్టుకుని బలవంతంగా లాగారు.*

## 'స్పిరిట్' ఇలా ఉండబోతుంది..





ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రాల్లో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్రేజీ కలయిక చిత్రమే "స్పిరిట్". దర్శకుడు సందీప్ రెడ్డి వంగతో చేయనున్న ఈ పోలీస్ యాక్షన్ డ్రామా కోసం అభిమానులు ఎప్పుడు నుంచో ఎదురు చూస్తున్నారు.

అయితే ఫైనల్ గా ఈ సినిమాపై ఇపుడు ఒకో ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకి వస్తుంది. రీసెంట్ గానే ఈ సినిమాని మెక్సికోలో స్టార్ట్ చేస్తున్నట్టుగా తెలిపిన సందీప్ ఇపుడు మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించాడు. స్పిరిట్ సినిమా మంచి ఆసక్తికరంగా, ఉత్కంఠ భరితంగా సాగే సబ్జెక్టు అని తాను కన్ఫర్మ్ చేసాడు. దీనితో ఇన్ని రోజులు సాలిడ్ యాక్షన్ సబ్జెక్టు మాత్రమే అనుకున్నవారికి ఇపుడు ఇదొక థ్రిల్లర్ టైప్ సినిమా అని కూడా తాను తీస్తున్నారని చెప్పవచ్చు.

## ఆ క్యారెక్టర్ కోసం 10 కేజీలు తగ్గాను: విజయశాంతి



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "అర్జున్ సన్నాఫ్ వైజయంతి". ఈ సినిమాను దర్శకుడు ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ఓ పవర్‌ఫుల్ లేడీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. ఐతే, ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో యాంకర్ సుమ.. చిత్రబృందంతో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశాంతి పలు విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో వైజయంతి క్యారెక్టర్ కోసం తాను 10 కేజీల బరువు తగ్గాను అని, అలాగే స్టంట్స్ విషయంలోనూ ధైర్యంగా ముందుకు వెళ్లాను అని ఆమె తెలిపారు.

కాగా ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా అశోక క్రియేషన్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు. అలాగే, ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ సరసన సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుంది. మరి ఈ సినిమా ఏ రేంజ్ హిట్ అవుతుందో చూడాలి. అన్నట్టు ఈ సినిమా గురించి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ.. "'కర్తవ్యం'లో వైజయంతి పాత్రకు కొడుకు ఉంటే ఎలా ఉంటుందో అదే ఈ సినిమా' అని కళ్యాణ్ రామ్ చెప్పుకొచ్చారు.


## 'విశ్వంభర' మౌనం కొనసాగింపు..

*మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్న చిత్రం "విశ్వంభర" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం కోసం అభిమానులు ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఉన్నారు కానీ ఈ సినిమా ఇపుడు ఎటూ తేలని విధంగా అభిమానుల్ని సందిగ్ధంలో పెట్టేసింది అని చెప్పాలి. అయితే ఈ మధ్యలో అయినా ఏదన్నా అప్డేట్ అసలు రిలీజ్ క్లారిటీ అయినా వస్తుందేమో అని ఎదురు చూసారు.*



*కానీ ఏది రాలేదు. అయితే ఇపుడు రామ నవమి సందర్భంగా అయినా కూడా ఏదన్నా చిన్న అప్డేట్ అయినా ఉండొచ్చేమో అని ఆశించారు కానీ మళ్ళీ విశ్వంభర నుంచి ఆ మౌనం అలానే కొనసాగుతుంది అని చెప్పక తప్పదు. మరి మేకర్స్ ఈ చిత్రం విషయంలో ఎందుకు ఇంత సైలెంట్ గా ఉన్నారు. మరి ఇంకెప్పుడు ఈ సినిమా నుంచి అప్డేట్స్ మొదలవుతాయో చూడాలి. ఇక ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.*

## నాని 'ది ప్యారడైజ్'పై లేటెస్ట్ అప్ డేట్



న్యాచురల్ స్టార్ నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'దసరా' చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించారు. ఈ సినిమాతో శ్రీకాంత్ ఓదెల ఓవర్ నైట్ లో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ గా మారిపోయాడు. ఇక ప్రస్తుతం నానితో 'ది ప్యారడైజ్' అనే మూవీని తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే, విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకుల్లో భారీ బజ్‌ని సృష్టించింది. అయితే, ఈ సినిమా షూటింగ్ పై లేటెస్ట్ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ నెల మూడో వారం నుంచి ఓ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేయనున్నారు.

ఈ సీక్వెన్స్ లో నానితో పాటు మిగిలిన నటీనటులు కూడా షూట్ లో జాయిన్ అవుతారట. కాగా పక్కా యాక్షన్ ఎలిమెంట్స్ తో రాబోతున్న ఈ సినిమాలో మాస్ కి ఫుల్ మీల్స్ లా ఉంటుందట సినిమా. అన్నట్టు ప్రముఖ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిర సినిమాస్ 'ది ప్యారడైజ్' చిత్ర ఓవర్సీస్ రైట్స్‌ను భారీ డీల్‌కు దక్కించుకున్నట్లు వార్తలు వచ్చాయి. పైగా నాని కెరీర్‌లో ఇది హయ్యెస్ట్ ఓవర్సీస్ డీల్ అని టాక్. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో నటించే కథానాయికను ఇంకా ప్రకటించలేదు. కాగా ఈ చిత్రానికి అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్నారు.